AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
ఆదివారం 1, జూన్ 2025 | సంపుటి : 15 సంచిక : 213 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

## ఫ్యామిలీ డ్రామాలా కవిత తీరు

- వారితో ప్రజలకు ఏం ఉపయోగం
- కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
- సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



2లో

భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సిని మాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా-భారాస ఎప్పుడూ కలవవు.

## అద్భుతమైన ఆపరేషన్

- సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
- ఆపరేషన్ సింధూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
- రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



2లో

చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు.



# అత్యాధునికంగా గోశాలలు



- పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి
- కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి
- తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన
- అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం

వి వ రా లు 2లో..

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ-పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు.



## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

## నిరసనగా 4న జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా

వార్త 2లో



### అఖిల్ వివాహానికి రేవంత్‌కు నాగార్జున ఆహ్వానం

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవ ంత్ రెడ్డిని సినీ నటుడు నాగార్జున దంపతు లు కలిశారు. తమ కుమారుడు అఖిల్ వివాహ వేడుకకు రావాలని ఆహ్వానాన్ని అంది ంచారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ వారి ని అభినందించారు.

# విశ్వ సుందరిగా ఓపల్ సుచాత

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ సుందరి-2025 ఫైనల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. బాలీవుడ్ తారల ప్రదర్శనల నడుమ హైదరాబాద్‌లోని హైటెక్స్ వేదికగా అంగరంగ వైభవంగా ఈ పోటీలు మొదలయ్యాయి. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని సొంతం చేసుకునేందుకు 108 దేశాల అందాల భామలు పోటీ పడిన విషయం తెలిసిందే. ఇప్పటికే పలు పోటీల్లో సత్తా చాటి 16 మంది క్వార్టర్స్‌కు ఎంపికయ్యారు. చివరి రౌండ్‌లో అమెరికా-కరేబియన్, ఆఫ్రికా, యూరప్, ఆసియా-ఓషియానా ఖండాల నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేస్తారు.

### మిస్ వరల్డ్‌గా థాయిలాండ్ అందాల భామ !

హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా నిర్వహించిన 72వ మిస్ వరల్డ్ ఫైనల్స్‌లో ఆసియా ఖండానికి చెందిన థాయిలాండ్‌కు చెందిన అందాల భామ ఓపల్ సుచాత విశ్వ సుందరి కిరీటాన్ని సాధించింది.గ్లోబల్‌గా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ పోటీలో 108 దేశాలకు చెందిన అందగత్తెలు పాల్గొనగా, ఓపల్ తన అందం, మేధ, ప్రతిభతో అన్ని దశల్లోను మెప్పించి మిస్ వరల్డ్ టైటిల్‌ను గెలుచుకుంది. ఈ గెలుపుతో ఓపల్ తన దేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవం తీసుకొచ్చింది.




# 4న రేవంత్ హస్తిన పయనం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సిఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన జూన్ 4వ తేదీన ఉండనుంది. జూన్ 4వ తేదీన రావాలని సిఎం రేవంత్‌రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ లకు ఏఐసిసి అగ్రనేతలు సూచించి నట్టుగా సమాచారం. అదేరోజు పిసిసి కార్యవర్గ కూర్పుతో పాటు మంత్రివర్గ విస్తరణ ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటు న్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్ర వ్యవ హారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్ హైదరాబాద్‌లో మకాం వేసి పార్ల మెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మె ల్యేలు, ఎంపిలు, ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. దీంతోపాటు పార్టీ పదవులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరికీ అవకాశం ఇస్తే బాగుంటుందో మీనాక్షి నటరాజన్ నియోజకవర్గాల వారిగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలోనే మీనాక్షి ఇచ్చే నివేదిక ఆధారంగా పిసిసి కార్యవర్గంతో పాటు- మంత్రివర్గ విస్తరణలో కూడా పలువురికి అవకాశాలు వస్తాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే జూన్ 4వ తేదీన ఈ రెండు అంశాలు కొలిక్కి వస్తాయని కాంగ్రెస్ వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.



# ఫ్యామిలీ డ్రామాలా కవిత తీరు

## వారితో ప్రజలకు ఏం ఉపయోగం

## కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం

## సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్

## మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా–భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్–భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజేపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజేపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రొడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ–లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపొందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# అద్భుతమైన ఆపరేషన్

## సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి

## ఆపరేషన్ సింధూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు

## రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్‌ఏఎల్ ఆలస్యం చేస్తోందని.. అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

## కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు

# నిరసనగా 4న జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద ధర్నా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇటీవల ఎమ్ఎల్సీ కవిత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు రాసిన లేఖ బహిర్గతం అయినప్పటి నుంచి రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో రాజకీయ వ్యవహారం హీటెక్కుతోంది. ఈ నేపథ్యంలో కవిత మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కెసిఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులకు నిరసనగా 4న ఇందిరాపార్క్ వద్ద జాగృతి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. తెలంగాణ జాగృతి నూతన కార్యాలయం ఓపెనింగ్ కు రెడీ అయ్యింది. ఇందిరా పార్క్ వద్ద పనిచేస్తున్న తెలంగాణ జాగృతి కార్యాలయం మూసివేయనున్నారు. దీనిని బంజారాహిల్స్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన నివాసం పక్కన ఉన్న భవనంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలోకి మార్చనున్నారు. దీనికి సంబంధించిన పూజ ఏర్పాట్లు– చేస్తున్నారు. పూజ అనంతరం ఎమ్మెల్సీ కవిత తెలంగాణ జాగృతి తరఫున కేసీఆర్ కి కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడంపై.. జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న ధర్నా పై.. కొత్త కార్యాలయంలో మాట్లాడనున్నారు.

# అత్యాధునికంగా గోశాలలు

## పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి

## కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి

## తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన

## అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ– పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు– చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు– చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు– చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంధ్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్‌ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశు పోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు– చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పిసిసి చీఫ్‌వి చిల్లర వ్యాఖ్యలు

## ఎక్స్ వేదికగా హరీష్ రావు ఖండన



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పిసిసి అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు పేర్కొన్నారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు– అంటూ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. విలువలకు తిలోదకాలు ఇచ్చి,సిఎం రేవంత్‌రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారని మహేష్‌కుమార్ గౌడ్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్ధాలు, నిజం అయిపోవు అని పేర్కొన్నారు. పెళ్ళి లోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప ఆయన ఆరోపించినట్లు– ఇతర పార్టీ నాయకులను గానీ, తమ పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ తాను వ్యక్తిగతంగా కలిసింది లేదని అన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మహేష్‌కుమార్ గౌడ్ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను అని పేర్కొన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు– వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ–లు, 420 హామీలు అమలుపై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు హరీష్‌రావు సూచించారు.

# చార్‌ధామ్ యాత్రకు భారీగా భక్తుల రాక

## గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తుల సందర్శన

**డెహ్రాడూన్ అక్షిత ప్రతినిధి :**

ఉత్తరాఖండ్ ఛార్‌ధామ్ యాత్రకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. చార్‌ధామ్, దేశవ్యాప్తంగానే కాకుండా విదేశీ భక్తులు ఏటా ఎంతో ఆసక్తిగా తరలివస్తుంటారు. ఈ యాత్రను హిందువులు ఎంతో ముఖ్యమైనదిగా భావిస్తుంటారు. జీవితంలో ఒక్కసారైనా చార్‌ధామ్ యాత్ర చేయాలనుకుంటారు. ఈ సీజన్‌లో చార్‌ధామ్ యాత్ర ప్రారంభమైనప్పటి నుంచి గత 30 రోజుల్లో 16 లక్షల మంది భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ ఏడాది కేదార్‌నాథ్ యాత్రకు రద్దీ పెరిగింది. మే 2న ఆలయ తలుపులు తెరుచుకున్నప్పటి నుంచి ఇంతవరకూ 6.5 లక్షల మంది కేదార్‌నాథ్‌ను దర్శించారు. గంగోత్రి, యమునోత్రి ధామ్‌లు అక్షయ తృతీయ పవిత్రదినాన తెరుకుకోవడంతో చార్‌ధామ్ యాత్ర అధికారికంగా ఏప్రిల్ 30న ప్రారంభమైంది. కేదార్‌నాథ్ ధామ్ మే 2న, బద్రీనాథ్ ధామ్ మే 4న తెరుచుకున్నాయి. ఈ ఆలయాలు ప్రతి సంవత్సరం ఆరు నెలలే తెరిచి ఉంటాయి. శీతాకాలం అక్టోబర్–నవంబర్‌లో మూతపడి ఏప్రిల్–మే÷–లో తెరుస్తుంటారు. హిందువులు అత్యంత పవిత్రమైన యాత్రల్లో ఒకటిగా చార్‌ధామ్ యాత్రను హిందువులు భావిస్తుంటారు. యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్‌ను చుట్టిరావడాన్ని చార్‌ధామ్ యాత్ర అంటారు. క్లాక్‌వైజ్‌లో యాత్ర సాగిస్తుంటారు. యమునోత్రితో మొదలై ఆ తర్వాత గంగోత్రి, కేదార్‌నాథ్ మీదుగా సాగుతూ బద్రీనాథ్‌తో యాత్ర ముగుస్తుంది. ఏప్రిల్–మే, అక్టోబర్–నవంబర్ మధ్య భక్తులు ఈ యాత్రలను చేపడుతుంటారు.

# గిరిజనాభివృద్ధికి పెద్దపీట

## కాంగ్రెస్‌తోనే గిరిజనలకు మేలు

## రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :**

గిరిజన వర్గాల అభివృద్ధికి బాటలు వేస్తూ వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్‌తోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని క్రీడా ఆశ్రమ పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ బునియాది కార్యకర్తల శిక్షణ తరగతులు శనివారం ముగిశాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ...ఇందిరాగాంధీ పాలనలో గిరిజనుల అభివృద్ధికి సుమారు 25 లక్షల అసైన్డ్ భూములను పంపిణీ చేశారని తెలిపారు.ఆ భూములను ధరణి పేరుతో బిఆర్ఎస్ నాయకులు స్వాధీనం చేసుకొన్నారని ఆరోపించారు. భూ భారతి చట్టం ద్వారా ఆ భూములను సర్వే చేసి మళ్లీ గిరిజనులకు స్వాధీనం చేస్తామని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమానికి, అభివృద్ద్ధి కోసం



కాంగ్రెస్ కొత్త విధానాలతో పథకాలను ప్రవేశ పెడుతున్నదని పేర్కొన్నారు. ప్రజల, ప్రభుత్వ భూములను కాపాడేందుకు ఇచ్చిన హామీ మేరకు ధరణి స్థానంలో భూ భారతిని అమలు చేస్తున్నదని అన్నారు. గిరిజన ప్రజల హక్కులపై నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి గిరిజన బిడ్డ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ముందుగా ఏఐసిసి సభ్యురాలు, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో కలిసి పాఠశాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానం చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపిలు రామసహాయం రఘురాంరెడ్డి, పోరిక బలరాం నాయక్, పినపాక, అశ్వారావుపేట, డోర్నకల్ ఎంఎల్ఎలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, డాక్టర్ జాటోత్ రాంచందర్‌నాయక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాస పథకం తొలి విడతగా లక్ష లోపు జూన్ -2 న ప్రారంభం




**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాజీవ్ యువ వికాసం తొలి విడతలో ఎంత మందికంటే పథకం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతను అందిస్తుంది. స్వంతంగా బిజినెస్ లు ఏర్పాటు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. అర్హులైన వారికి రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుంది. ఈ నేపథ్యంలో వారు స్వయంగా వ్యాపారాలు ప్రారంభించవచ్చు. 2025లో మార్చి 15న రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది. రూ. 6వేల కోట్లతో ఈ పథకం అమలు చేయనుంది. ఈ నేపథ్యంలో ఈ పథకానికి 16 లక్షల మంది పైగా దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 2 తొలి విడత లక్ష మందికి రూ.50 వేలు, లక్షలోపు యూనిట్ల ప్రొసీడింగ్ ఇవ్వనుంది. జూన్ 9 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది. జూన్ 10 నుంచి 15 వరకు లబ్ధిదారులకు శిక్షణ ఇచ్చి జూన్ 16 నుంచి యూనిట్ల ప్రారంభత్సవాలు ఉంటాయి. ఈ నేపథ్యంలో రూ.లక్ష నుంచి రెండు లక్షల వరకు రూ.2 నుంచి 4 లక్షల యూనిట్లకు త్వరలో నిధులు కూడా మంజూరు చేయడానికి సన్నద్ధం అవుతోంది ప్రభుత్వం. దీని ద్వారా తొలి విడతగా లక్ష లోపు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శిక్షణనిచ్చి రుణాలు అందజేయనున్నది.

# మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే కేసులు తప్పవు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు. ఈరోజు సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మైనర్ల డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ రూట్, త్రిబుల్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన మైనర్ల తల్లిదండ్రులకు, వాహన చోదకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. వారం రోజులుగా మైనర్ల డ్రైవింగ్ , సెల్ఫోన్ డ్రైవింగ్ , రాంగ్ రూట్ త్రిబుల్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించామని చెప్పారు. సెల్ఫోన్లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకచర్యలుతీసుకుంటున్నట్లు తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకపోవడం వంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు మైనర్లకు వాహనాలు ఇస్తే మైనర్లతో పాటు వాహన యజమానులు, మైనర్ల తల్లిదండ్రులపై కేసులు తప్పవని , ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతనిబంధనలుపాటించాలని కోరారు. రోడ్డు భద్రత అందరి భాధ్యతన్నారు. సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# 29వ వివాహాది వార్షికోత్సవం



**సూర్యాపేట అక్షిత ప్రతినిధి**

గరిడేపల్లి మండల కేంద్రం కితవారిగూడెం గ్రామం బేతెల్ ప్రార్థన మందిరం నందు హుజూర్నగర్ నియోజకవర్గం పాస్టర్స్ పెలోషిఫ్ చైర్మన్ మరియు బేతెల్ ఇవాంజికల్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు రెవ. తలకప్పల దయాకర్ సువార్త దంపతులకు 29వ వివాహాది వార్షికోత్సవం సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం కేక్ కట్ చేసి, స్విట్స్ పంచిపెట్టినారు అనంతరం శాలువా, పూల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్ వారికి వివాహాది శుభాకాంక్షలు తెలియజేసి మాట్లాడుతూ నిగర్వి స్నేహశీలి మృధుస్వభావి గొప్ప దైవజనులు అనీ ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రెవ. అన్నేపాక రవికాంత్, సూర్యాపేట జిల్లా సెక్రటరీ రెవ. మాతంగి పీటర్, హుజూర్నగర్ సెక్రటరీ రెవ. పాతకోటి దేవదానం, హుజూర్నగర్ మండల పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు పాస్టర్. హానోక్ పీటర్, ఉటుకూరి రాజు,రెవ గుగులోత్ రవి నాయక్, రెవ. ఏర్పుల క్రీస్టోఫర్, పాస్టర్ కొత్తపల్లి జోసెఫ్,బండారు సల్మాన్ పాల్గొన్నారు.

# పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా అవగాహన సదస్సు

## – రామన్నపేట గ్రామ పంచాయితీ అవరణలో కార్యక్రమం ఏర్పాటు
## – ముఖ్య అతిథులుగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అదేశలనుసారం మండల న్యాయ సేవాదికార సంస్థ, న్యాయ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రము గ్రామ పంచాయితీ ఆవరణలో " పొగాకు వ్యతిరేక దినోత్సవం" (నో టూభాకో డే ) సంధర్భంగా మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ రామన్నపేట%డ% సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బహిరంగ ప్రదేశాలలో పొగ త్రాగటం వలన ఇతరుల ప్రాణాలకు హాని కలిగిస్తుంది అలాగే గుట్కా హుక్కా, సిగార్ పాన్ మసాలా వంటి మాదకద్రవ్యాల వల్ల క్యాన్సర్ కు దారితీస్తుంది కావున భూమ్మీద ఉన్న అన్ని జీవరాశుల్లో మనిషి అత్యంత తెలివైన జీవి కాబట్టి విజ్ఞత, విచక్షణ, సంస్కారంతో ఆలోచించి పొగాకు వాడటం క్యాన్సర్ కు దారితీస్తుంది అని సమాజంలో ప్రతి పౌరుడు ఇతరులకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులతో భవిష్యత్లో పొగాకు, గుట్కా, హుక్కా, సిగరేట్ వంటి నికోటిన్ పదార్థాల జోలికి వెళ్లనని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రముఖులు రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు మరియు పోలీస్ సిబ్బంది, గవర్నమెంట్ అనిస్తీసియా డాక్టర్ దేవేందర్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు మజీద్, మరియు లాయర్లు, గ్రామ పంచాయితీ కార్యదర్శి, ఇతర సిబ్బంది, మండల లీగల్ సర్వీస్ అథారిటీ "రామన్నపేట ప్యారా లీగల్ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ కవాతు: ఏసీపీ పరకాల







**వరంగల్, అక్షిత బ్యూరో:**

శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహిస్తున్నామని పరకాల ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. ఈ మేరకు పరకాల డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో పరకాల మండల కేంద్రంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు చేపట్టారు. ఏసీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్ని జెండా ఊపి కవాతు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ డిప్యూటీ కామాండెంట్ సరస్వతి,ఇన్స్ స్పెక్టర్లు క్రాంతి కుమార్, సంతోష్, రంజిత్ తో పాటు ఎస్. ఐ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాణిక్ రావు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ సాయిబాబా...




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: శేరిలింగంపల్లి**

కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ మరియు రిటైర్డ్ అల్విన్ కంపెనీ సెక్రటరీ కీర్తి శేషులు కొమిరిశెట్టి మాణిక్ రావు తృతీయ వర్ధంతి సందర్భంగా ఖాజాగూడ గ్రామంలో బిఆరెస్ పార్టీ మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు. ఆయన మాణిక్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బంధు మిత్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఆర్టీఐ దరఖాస్తులు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

## – చర్యలు తీసుకునే వరకు పోరాడి తీరుతాం
## – మహబూబ్ నగర్ జిల్లా కార్యవర్గ సమావేశం
## – ధ్వజమెత్తిన ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్

**మహబూబ్ నగర్ అక్షిత ప్రతినిధి**




సామాన్యులకి బ్రహ్మాస్త్రంగా పని చేస్తున్న సమాచార హక్కు చట్టం ప్రకారం చేసుకున్న దరఖాస్తులను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆర్టీఐ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ అన్నారు. శనివారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆర్టీఐ ఫోరం జిల్లా అధ్యక్షులు మంగరాయి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ అందరికీ నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల గణేష్ ను జిల్లా అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచారం కోసం ఇచ్చిన దరఖాస్తుల విషయంలో నిర్లక్ష్యం చేసి, కాలయాపన చేస్తే సహించేది లేదని, ఆ అధికారులపై చర్యలు తీసుకునే వరకు పోరాడుతామని, రాష్ట్ర కమిషన్ స్థాయిలో కాకున్నా కోర్టు వరకు వెళ్లి పోరాడుతూ చట్టం ప్రకారం చర్యలు తీసుకునే వరకు ఊరుకునేది లేదని ధ్వజమెత్తారు. చాలా కార్యాలయాలలో అడిగిన సమాచారం ను అధికారులు కావాలని నిర్లక్ష్య ధోరణితో, కాలయాపన చేస్తూ, కొన్ని చోట్ల తప్పుడు సమాచారం, మరికొన్ని చోట్ల అసంపూర్తిగా సమాచారం ఇస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్లను అనుసరించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గుజ్జుల రవి కుమార్, నారాయణపేట జిల్లా అధ్యక్షులు నరేష్, మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి బీంరెడ్డి, ఉపాధ్యక్షులు పొల శేఖర్, కోశాధికారి శ్రీనివాస్, మహబూబ్ నగర్ డివిజన్ అధ్యక్షులు బండి మల్లేష్, మండల రూరల్ అధ్యక్షులు ప్రసాద్, మహ్మద్ బాద్ మండల అధ్యక్షులు ముకుందా, అడ్డాకుల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, కౌకుంట్లా మండల అధ్యక్షులు సంతోష్, ముసాపెట్ మండల అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి మామిల్ల శ్రీనివాస్, కోశాధికారి నాగవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.




# కార్పొరేట్ విద్యసంస్థలు చేస్తున్న విద్యావ్యాపారాన్ని అరికట్టాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్, ఖిలా వరంగల్ మండల పరిధిలో కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడిని అరికట్టాలని పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు స్టేషనరీ లను విక్రయించడానికి అరికట్టాలని కోరుతూ ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో ఏం,ఈ,ఓ లు గంప అశోక్, బత్తుల ప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి నాయకులు మాట్లాడుతూ మండలాల పరిధిలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థ లు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయల ఫీజులను వసూలు చేస్తూ , ఈ టెక్నో , డిజి, ప్రైమ్ తదితర తోక పేర్లతో ప్రజలను మభ్యపెడుతూ పాఠశాల ఆవరణలో పాఠ్యపుస్తకాలు స్టేషనరీ వస్తువులు, డ్రెస్సులు విక్రయిస్తూ విద్యార్థులను విలువ దోపిడీ చేస్తున్నారనీ వారు ఆరోపించారు. ఇలాంటి స్కూల్ లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏ.ఐ.ఎస్.బి నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేహాన్, నవీన్ , సుమన్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# నీతి ఆయోగ్ పాలక మండలి..
# రాష్ట్ర కూటమి ప్రభుత్వ తీరు

## సంపాదకీయం...

**నీతి ఆయోగ్ పదవ పాలకమండలి భేటీ ఈ నెల 24న జరిగింది. దేశ ప్రధాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి 24 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 7 కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, ముఖ్యమంత్రులు హాజరుకాని రాష్ట్రాల నుంచి వారి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రత్యేకంగా 'వికసిత్ భారత్ 2047 కోసం వికసిత్ రాష్ట్రాలు' అనే అంశంపై ప్రత్యేక చర్చ జరిగింది. అయితే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలలోని పాలక పార్టీల ప్రతినిధులు తమ రాష్ట్రాల ఎడల బిజెపి అనుసరిస్తున్న వివక్షతపై నిలదీశారు. రాష్ట్రాలు అభివృద్ధి కాకుండా 2047 నాటికి వికసిత భారత్ ఎలా సాధ్యమౌతుందని ప్రధానిని నిలేశారు. రాష్ట్రాలకిచ్చే కేంద్ర పన్నుల వాటాపై ప్రశ్నించారు.**



భారత్ వంటి సమాఖ్య ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా రాష్ట్రాలకు ఇవ్వాల్సిన నిధులపై దేబిరించాల్సి రావటం, చివరికి పోరాటాలు, వ్యాజ్యాలకు దిగాల్సిన అనివార్య పరిస్థితులు కల్పించటం రాష్ట్రాలకే కాదు%ౌ%దేశాభివృద్ధికి కూడా తీవ్ర విఘాతం ఏర్పడుతుందని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన 41 శాతం పన్నుల వాటాను కూడా రాష్ట్రాలకు తిరిగి ఇవ్వడం లేదని, కేవలం 33.16 శాతం మేరకే ఇస్తున్నారని, రాష్ట్రాలను ఈ విధంగా అణగదొక్కటం దేశ సమాఖ్య వ్యవస్థకి పెను ప్రమాదమని తేల్చి చెప్పారు. కేంద్ర ప్రాయోజిత పథకాల్లో రాష్ట్రాల వాటాను భారీగా పెంచి కేంద్రం అదనపు భారం మోపుతున్నదని ఘాటుగా స్పందించారు. రాష్ట్రాల పట్ల వివక్షను వీడి కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు కనీసం 50 శాతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశానికి హాజరైన ఎ.పి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇవేవీ ప్రస్తావించకుండా కేంద్ర బిజెపి వికసిత విజన్‌కు జేకొట్టారు. రాష్ట్రంలో స్వర్ణాంధ్ర ప్రదేశ్ విజన్ 2047 పేర కేంద్ర విధానాలను ఎలా అమలు చేస్తున్నదీ తెలిపేలా బ్లూప్రింట్ ప్రజెంట్ చేశారు. ప్రత్యేక హోదా గానీ, రాష్ట్ర విభజన చట్టంలో ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఇంకా అమలు కాకుండా ఉన్న అంశాలు గానీ, రెవిన్యూ లోటు భర్తీ, అమరావతి రాజధాని, పోలవరం నిర్మాణ నిధులు, వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ఆగిపోయిన నిధులు/ప్యాకేజీ తదితర ఏ ఒక్క దానిని ప్రధాని ముందు ప్రస్తావించలేదు. రాష్ట్రంలో రైతాంగ పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా బర్లీ, కోకో వంటి అనేక వాణిజ్య పంటల ధరలు దారుణంగా పడిపోవడం, ఎన్నడూ లేనివిధంగా కంపెనీలు ఉత్పత్తులను కొనుగోలు చేయకపోవడం వంటి పరిస్థితులను కూడా ప్రధాని ముందుకు తీసుకెళ్లలేదు. కనీసం ఈ పంటలకు కేంద్రం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయాలని కూడా డిమాండ్ చేయలేదు.రెండో వైపు రాష్ట్ర ప్రభుత్వం సరిపడ ఆదాయం లేక తీవ్ర నిధుల సమస్యను ఎదుర్కొంటున్నది. పరిమితికి దాటి అప్పులు సేకరిస్తూ రాష్ట్రాన్ని అప్పులమయం చేస్తున్నది. మూలధన పెట్టుబడులకు కోతలు పెడుతున్నది. అత్యవసర మౌలిక సదుపాయాలకు కూడా అవసరమైన నిధులు కేటాయించడం లేదు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలు ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలు, యువగళం హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయకుండా దాటేస్తున్నది. రకరకాల పన్నులు పెంచి ప్రజల నుండి అధిక ఆదాయాన్ని రాబట్టే ప్రయత్నం చేస్తున్నది. ప్రజల ఆదాయాలను, కొనుగోలు శక్తిని దెబ్బతీస్తున్నది. ముఖ్యమంత్రి ఈ వాస్తవ పరిస్థితిని వివరించి, నిధులిచ్చి ఆదుకోవాల్సిన పరిస్థితిపై మోడీ ప్రభుత్వాన్ని నిలేసి ఉండాల్సింది.వీటిలో ఏ ఒక్క అంశాన్ని సమావేశంలో లేవనెత్తలేదు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారు. కేంద్ర బిజెపికి లొంగి వుండటం ద్వారా కనీసం అదనపు అప్పులు, కొన్ని ప్రాజెక్టులనైనా పొందవచ్చనే తలంపుతో రాష్ట్రానికి చట్టబద్ధంగా రావాల్సిన వేల కోట్ల నిధులను వదిలేసి రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలను కేంద్ర మోడీ ప్రభుత్వానికి తాకట్టు పెట్టారు.పైపెచ్చు కేంద్ర ప్రభుత్వ నయా ఉదారవాద విధానాలను రాష్ట్రాల్లో అమలు చేసేందుకు మూడు ఉపసంఘాలను కేంద్రం నియమించాలని కోరారు. రాష్ట్రాలపై కేంద్రం పెత్తనాన్ని చంద్రబాబు మరింత బలపరుస్తున్నారు. ముఖ్యంగా వచ్చే 22 ఏళ్లలో 15 శాతం వార్షిక వృద్ధిరేటు సాధించి తలసరి ఆదాయం 42 వేల డాలర్లకు తీసుకెళ్లబోతున్నట్లు వెల్లడించారు. వికసిత్ భారత్ 2047కి ఆంధ్రప్రదేశ్ వాటా కింద 2.4 లక్షల కోట్ల డాలర్ల జిఎస్‌డిపి సమకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. వృద్ధి రేటు పెంపు ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ వ్యూహంగా ఉన్నది. ఇందుకోసం ప్రైవేట్ పెట్టుబడులను పెద్దఎత్తున ఆకర్షించాలని నిర్ణయించినట్లు ప్రకటించారు. అలాగే పిపిపి విధానాన్ని అన్ని రంగాల్లో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వయబులిటి గ్యాప్ నిధులు అందించాలని కోరారు. అంటే రాష్ట్రంలో పెద్దఎత్తున ప్రైవేటీకరణ విధానాలు చేపట్టబోతున్నట్లు, సారవంతమైన భూములు, సుదీర్ఘమైన తీర ప్రాంతం, ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ల దారాదత్తం చేయటానికి రాష్ట్ర కూటమి ప్రభుత్వం వేగంగా అనేక చర్యలు తీసుకోబోతున్నట్లు స్పష్టం అవుతున్నది. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న నయా ఉదారవాద విధానాల అమలుకు ఎ.పి ని దేశంలో ముందు భాగాన నిలబెట్టటమే రాష్ట్ర ప్రభుత్వ కర్తవ్యంగా కనిపిస్తోంది.వికసిత భారత్ 2047 కోసం వికసిత రాష్ట్రాల పేర నిర్వహించిన నీతి ఆయోగ్ భేటీ ముఖ్య లక్ష్యం%ౌ% కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలను అన్ని రాష్ట్రాల్లో వేగంగా అమలు చేయడమే. వీటి అమలుకు కేంద్ర రాష్ట్రాలు కలిసి టీమ్ ఇండియాలా పని చేయాలని ప్రధాని ఉపదేశించారు. అంతేగాక ఈ సంస్కరణలను రాష్ట్రాల నుండి నగరాలు, నగరపాలక సంస్థలు, జిల్లాలు, గ్రామ స్థాయి వరకు అమలుచేయాలని అప్పుడే అవి అభివృద్ధి చెంది వికసిత్ భారత్‌లో భాగస్వామ్యం కాగలవని పేర్కొన్నారు. అంటే ఈ సంస్కరణలు గ్రామ స్థాయి వరకు వేగంగా అమలు చేయాలనేది కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉంది.అంతర్జాతీయ పెట్టుబడిదారులు తమ పెట్టుబడులను భారత్‌కు తరలించటానికి సిద్ధంగా ఉన్నారని అందుకు రాష్ట్రాలు కాలం చెల్లిన చట్టాలను, పెట్టుబడులకు ఆటంకంగా ఉన్న నిబంధనలను, నియంత్రణలను రద్దు చేసి పెట్టుబడి దారులతో స్నేహపూర్వక వాతావరణం కలిగి వారికి రెడ్ కార్పెట్ పర్చాలని రాష్ట్రాలను ప్రధాని కోరారు. భూ చట్టాలను ఇంకా సరళతరం చేయడం, వ్యవసాయ రంగంలో ప్రవేశానికి కార్పొరేట్ శక్తులకు స్వేచ్ఛ కల్పించడం, విద్య, వైద్య రంగాలను మరింత సరళతరం చేయడానికి రాష్ట్రాలు పూనుకోవాలని ఆదేశించారు.ఈ సంస్కరణలను బలవంతంగా అన్ని రాష్ట్రాల్లో అమలు చేయించటానికి కేంద్ర బిజెపి సిద్ధమైంది. అమలు చేయని ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలపై మరింత వివక్ష, ఆర్థికంగా అణిచివేత చర్యలకు పాల్పడబోతున్నది. ఆర్థిక సంఘం నిధుల్లో కోతలు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో వివక్షత, అప్పుల సేకరణపై ఆంక్షలు, పరిమితిపై కుదింపు, కేంద్ర అభివృద్ధి ప్రాజెక్టులు కేటాయింపు నిరాకరణ, మొత్తం రాష్ట్రాల ఆర్థిక కార్యకలాపాల దిగ్బంధం వంటి క్రూరమైన చర్యలకు కేంద్రం మరింత తెగబడే అవకాశం ఉంది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత కేంద్రీకృత పద్ధతిలో రాష్ట్రాల ఆర్థిక వనరులపై వ్యవహరించిన ప్రభుత్వం మరొకటి లేదు.

# కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదు

**కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లు**

**నోటీసులపై 4న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా**

**బనకచర్ల ద్వారా గోదావరి జలాల దోపిడీ**

**ఎపికి అనుకూలంగా రేవంత్ మౌనం**

**తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ**

**నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కెసిఆర్ మీద ఈగవాలినా ఊరుకునేది లేదని భారాస ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత హెచ్చరించారు. తెలంగాణ ప్రజల గొంతుకగా తెలంగాణ జాగృతి సంస్థ పనిచేసిందని కవిత అన్నారు. కెసిఆర్‌కు జాగృతి, బిఆర్ఎస్ రెండు కళ్లని అన్నారు. కాళేశ్వరం కమిషన్ నోటీసులపై జూన్ 4న పెద్ద ఎత్తున ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తామని ప్రకటించారు. బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేసిన 'తెలంగాణ జాగృతి' నూతన కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితో జాగృతి సంస్థ ఏర్పడిందన్నారు. తెలంగాణ తెచ్చినందుకా లేక తెలంగాణ కోసం పనిచేసినందుకా కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. అది కాళేశ్వరం కమిషన్ కాదని, కాంగ్రెస్ కమిషన్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్‌పై ఈగవాలినా సహించబోమని హెచ్చరించారు. జాగృతి సంస్థను ప్రారంభించి 18ఏళ్లు అయిందని, ఇప్పటి వరకు అశోక్‌నగర్‌లో జాగృతి కార్యాలయం ఉండేది.. ఇప్పుడు బంజారాహిల్స్‌కు మార్చామని, ఇకపై ఇక్కడి నుంచే సంస్థ కార్యకలాపాలు కొనసాగిస్తామని అన్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎందరో ఆశీస్సులు అందించారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయి. గత పదేళ్ల కేసీఆర్ పాలనకు.. ఇప్పటి కాంగ్రెస్ పాలనకు ఎంతో తేడా ఉంది. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా 'జై తెలంగాణ' అనాలి. అమరవీరులకు నివాళులు అర్పించాలి. కనీసం రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజైనా రేవంత్‌రెడ్డి.. 'జై తెలంగాణ' అనాలని డిమాండ్ చేశారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం పథకం ఎందుకు తెస్తున్నారు. రాజీవ్ గాంధీకి తెలంగాణకు ఏం సంబంధం. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి కానీ, రాజీవ్ యువ వికాసం అని ఉండకూడదన్నారు. కేసీఆర్‌కు రెండు కళ్లలా పనిచేస్తాం.. ఒక కన్ను భారాస అయితే, రెండోది జాగృతి సంస్థ. కేసీఆర్‌పై ఈగ వాలినా ఊరుకోం. కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చారంటే.. యావత్ తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్టే. ఈ రాష్ట్రానికి ఆయన ఏం చేశారో ప్రజలందరికీ తెలుసు తెలంగాణ తెచ్చిన వ్యక్తికి నోటీసులు ఇస్తారా? అది కాళేశ్వరం కమిషన్ కాదు.. కాంగ్రెస్ కమిషన్ అంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తాం. మహాధర్నాలో నోటీసుల కుట్ర మొత్తం వివరిస్తాం. గోదావరి-కావేరీ లింకేజీతో నదీ జలాలు తెలంగాణకు శాశ్వతంగా దూరమవుతాయి. బనకచర్ల ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లు తీసుకుపోతుంటే రేవంత్‌రెడ్డి ఏం చేస్తున్నారు? నదుల అనుసంధానాన్ని కేసీఆర్ వ్యతిరేకించారు. తుపాకుల గూడెం వద్ద రివర్ లింకేజీ ఉండాలని ఆయన సూచించారు. ఇచ్చంపల్లి వద్ద రివర్ లింకేజీ పెడతామని కేంద్రం చెప్పింది. జూన్ 2న నదీ జలాలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టాలని డిమాండ్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. బంజారాహిల్స్ కార్యాలయంలో ఆచార్య జయశంకర్, కేసీఆర్ ఫొటోలతో తెలంగాణ జాగృతి బ్యానర్ పెట్టారు. కొత్త కార్యాలయంలో బీఆర్ అంబేడ్కర్, ఆచార్య జయశంకర్, తెలంగాణ తల్లి, జ్యోతిబా ఫులే, సావిత్రిబాయి ఫులే విగ్రహాలతో పాటు- అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు- చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సవం నాడు అమరవీరులకు రేవంత్ నివాళులర్పించాలి. నివాళులర్పించని వారికి కుర్చీలో కూర్చునే అర్హత లేదు. ఉద్యమకారులపైకి గన్ తీసుకెళ్లిన వాళ్లు.. ప్రస్తుతం రాష్ట్రానికి సీఎం అయ్యారు. తెలంగాణ పథకాలకు తెలంగాణ వారి పేర్లే పెట్టాలి. తెలంగాణ యువ వికాసం అని ఉండాలి..

# దిగ్గజ కార్పొరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

**తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం**

**ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం**

**ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ-ారర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీ-ఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## ఆట



# ఐపీఎల్ కప్ పై చర్చోపచర్చలు

అక్షిత ప్రతినిధి :

ఐపీఎల్ ఫైనల్ కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్ లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్యాన్స్ మొత్తం రాయల్ చాలెంజర్స్ బెంగళూరే కప్ అందుకోవాలని అనుకుంటున్నారు. కనీసం కోహ్లీ కోసమైనా కప్ ఆ జట్టు గెలవాలని సగటు క్రికెట్ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. అందుకే ఈ సారి ఫైనల్ రికార్డు స్థాయిలో వ్యూయర్ షిప్ సాధించడం ఖాయంగా కనిపిస్తోంది. అన్ని జట్లపై ఈ టోర్నీలో బెంగళూరు మంచి ఆటతీరు కనబరిచిందని అంటున్నారు. అయితే హ్యూమనిటీ పేరుతో బెంగళూరును ట్రోల్ చేయడం మాత్రం నెటిజన్లు కొనసాగిస్తున్నారు. కాని ఐపీఎల్ లో ఆర్సీబీకి ఇప్పటి వరకూ



ఎదురవుతున్న దురదృష్టాన్ని చూసి.. చాలా మంది భయపడుతున్నారు. ఆర్సీబీపై వ్యతిరేక ప్రచారాన్నీ ఖండిస్తున్నారు. అయితే విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం ఈ సాలా కప్ నమదే అనే కన్నడ నినాదాన్ని మాత్రం గట్టిగానే వినిపిస్తున్నారు.



## ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర

అక్షిత ప్రతినిధి :

2025 ఐపీఎల్?లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్– 2కు అర్హత సాధించింది. ముల్లాన్?పుర్ వేదికగా శుక్రవారం గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్? మ్యాచ్?లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్?ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్? టైమ్?కు బంతినిచ్చాడు. తన బౌలింగ్?లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తైయ్యే వరకు మ్యాచ్ ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను. తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్?తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్?లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్?లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్?లో గుజరాత్?కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్? ఓ లైవ్ స్ట్రీమింగ్? ప్లాట్?ఫామ్?తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్?లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది.? నాలుగో బంతికి సూపర్ యార్కర్?తో వాషింగ్టన్ సుందర్?ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్?లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్?లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్?లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్?– 2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్?తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్?లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్?కు అర్హత సాధిస్తుంది.

# వచ్చే నెలలో వన్స్‌మోర్

## ముున్ముందూ వడ్డీరేట్ల కోతలే!

## రాబోయే ద్రవ్య సమీక్షలో రెపో మరో పావు శాతం కట్?

## ఆగస్టులోనూ ఇంకో 25 బేసిస్ పాయింట్లు డౌన్

## వచ్చే నెల 6న ఆర్బీఐ పాలసీ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

గత ఏడాదిదాకా వడ్డీరేట్ల విషయంలో కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ).. ఈ ఏడాది మొదలు తమ పాలసీని మార్చుకున్నది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి, ఏప్రిల్ ద్రవ్య సమీక్షల్లో పావు శాతం (25 బేసిస్ పాయింట్లు) చొప్పున రెపో రేటును అర శాతం (50 బేసిస్ పాయింట్లు) తగ్గించింది. అయితే రాబోయే ద్రవ్య సమీక్షల్లోనూ ఆర్బీఐ ఇదే వైఖరిని ప్రదర్శించవచ్చన్న అంచనాలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. జూన్, ఆగస్టుల్లో 25 బేసిస్ పాయింట్ల చొప్పున, మరో 50 బేసిస్ పాయింట్లు తగ్గవచ్చని అంటున్నారు.ప్రస్తుతం రెపో రేటు 6 శాతంగా ఉన్నది. నిజానికి కరోనా దెబ్బకు దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థలో నూతనోత్తేజం నింపేందుకు వడ్డీరేట్లను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వరుసగా తగ్గించుకుంటూపోయారు. అయితే పరిస్థితులు చక్కబడటం, ద్రవ్యోల్బణం విజృంభించడంతో తిరిగి పెంచుకుంటూపోయారు. ఫలితంగా 6.5 శాతానికి చేరింది. ఆ తర్వాత చాలాకాలంపాటు వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉండిపోయాయి. కానీ దాస్ వెళ్తూవెళ్తూ వడ్డీరేట్లు ఇక తగ్గబోతున్నాయన్న సంకేతాలిచ్చారు. దీనికి తగ్గట్టుగానే కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఆధ్వర్యంలో నిర్ణయాలు వెలువడుతున్నాయి.

### వృద్ధికి ఊతమిచ్చేలా..

అటు రిటైల్, ఇటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఆర్బీఐ ఆమోదయోగ్య స్థాయిల్లోనే ఉండటంతో.. వడ్డీరేట్ల కోతలకే ఆర్బీఐ మొగ్గు చూపుతున్నది. ఈ తరుణంలో వృద్ధిరేటు నిరాశాజనకంగా ఉండటం.. మరింతగా వడ్డీరేట్ల తగ్గింపునకు అవకాశాలనిస్తున్నది. గత ఆర్థిక సంవత్సరానికి (2024–25)గాను దేశ జీడీపీ వృద్ధిరేటు నాలుగేండ్ల కనిష్ఠాన్ని తాకుతూ 6.5 శాతంగానే నమోదు కావడం.. రాబోయే ద్రవ్య సమీక్షల్లో వడ్డీరేట్ల కోతలకు మరింతగా ఆర్బీఐకి వీలు కల్పిస్తున్నట్టు చెప్తున్నారు. ఈ ఏడాది రెపో రేటు 5–5.25 శాతానికి దిగిరావచ్చున్న అంచనాల్ని కూడా నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. పైగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలు..వాణిజ్య యుద్ధానికి దారి తీస్తుండటంతో ప్రధాన దేశాల రిజర్వ్ బ్యాంకులు వడ్డీరేట్ల కోతల దిశగానే అడుగులు వేస్తున్నాయి. అప్పుడే దేశ జీడీపీ వృద్ధికి బలం చేకూరగలదని భావిస్తున్నాయి. దీంతో భారత జీడీపీ వృద్ధి బలోపేతానికీ వడ్డీరేట్ల తగ్గింపులు ఉండవచ్చని అంటున్నారు. ఇక ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గిస్తే వాహన, నిర్మాణ రంగాలకు కొత్త ఉత్సాహం రాగలదని, రుణాలపై వడ్డీభారం తగ్గి ఈఎంఐలు దిగిరావచ్చని కూడా ఆయా వ్యాపార వర్గాలు ఆశిస్తున్నాయి. వాహన, గృహ రుణాలు చౌకగా మారితే అమ్మకాలు పెరుగుతాయని, అప్పుడు అన్నిరకాలుగా దేశ ఆర్థిక వ్యవస్థకూ కలిసొస్తుందని అంటున్నారు.




www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## బిజినెస్..

## గోల్డ్ లోన్లు తీసుకునేవారికి ఊరట!

### రూ.2 లక్షలలోపు రుణగ్రహీతలకు మినహాయింపునివ్వండి

### ఆర్బీఐ నూతన మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచన

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

బంగారు రుణాలపై రిజర్వుబ్యాంక్ ప్రతిపాదించిన కొత్త మార్గదర్శకాలపై ఆర్థిక మంత్రిత్వ శాఖ పలు సూచనలు చేసింది. బంగారం తాకట్టుపై రూ.2 లక్షల లోపు తీసుకునే రుణ గ్రహీతలకు ఈ మార్గదర్శకాల నుంచి మినహాయింపు నివ్వాలని సూచించింది. సెంట్రల్ బ్యాంక్ రూపొందించిన ఈ మార్గదర్శకాలపై దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలు అభ్యంతరాలు వ్యక్తంచేయడంతో చివరకు ఆర్థిక మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా తమిళనాడుకు చెందిన అన్ని రాజకీయ పార్టీలు ఈ ముసాయిదా మార్గదర్శకాలు చిన్నస్థాయి రుణ గ్రహీతలకు రుణాలు తీసుకోవడం కష్టతరంకానున్నదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన నేపథ్యంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ సూచన చేసింది.గత నెలలో ఆర్బీఐ పసిడి రుణాలపై ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. అందులో పసిడి తనఖా పెట్టుకొని ఇచ్చే రుణ విలువ, ఈ పసిడి విలువలో 75 శాతం కంటే మించరాదని పేర్కొంది. దీనివల్ల చిన్న, సన్నకారు రైతులకు రుణాలు లభించడం కష్టతరంకానున్నదని తమిళనాడు రాజకీయ పార్టీలు, రైతు సంఘాలు నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యాంక్ జారీ చేసిన ముసాయిదాను ఆర్థిక సేవల విభాగం పరిశీలించింది. చిన్న బంగారు రుణ గ్రహీతల అవసరాలపై ప్రభావం పడకుండా ఉండే కొత్త మార్గదర్శకాలను జారీ చేయాలని ఆర్బీఐకి సూచించింది.

# నిరుపేద విద్యార్థిని కి ఆర్థిక చేయూత అందించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్ పరిధి లోని లెప్రసి కాలనీ కి చెందిన జుంజుపల్లి సుందర్రావు- శారదమ్మ ల కుమార్తె జుంజుపల్లి పావని హైదరాబాద్ నందు పారా మెడికల్ కోర్సు చదువుతుండగా కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని తనకు చదువుకొని ప్రయోజకురాలు కావాలని ఆశగా ఉందని కానీ అందుకు తగినటువంటి ఆర్థిక పరిస్థితి బాగోలేక తీవ్ర మనోవేదన కు గురై ఆదుకోవాలని దాతల సహకారం కావాలని వేడుకోగా పెద్ద మనసు చేసుకొని దాతల సహాయం అందించాలని కోరగా తక్షణమే స్పందించి తన చదువు కొరకు నేనున్న అంటూ తన వంతు సహాయంగా నిరుపేద విద్యార్థినికి 10,000 /- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు చదువుకొనుటకు తన సహకారం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి రాము టీచర్ వెంకటరమణ జీవా నవీన పాల్గొన్నారు.

## నాంపల్లి గ్రామసభలో పలు అంశాలపై తీర్మానం




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎస్. ఝాన్సీ ప్రత్యేకాధికారి అధ్యక్షత న సాధారణ గ్రామసభ నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశంలో పైపలైన్ లీకేజీ పనులు వీధి దీపాలు ఏర్పాటు పారిశుధ్యంనకు ఆటంకం కలిగించే వారికి నోటీసు ఇవ్వడం అక్రమ నిర్మాణాలు చేయువారికి నోటీసు జారీ ప్లాస్టిక్ నిషేధంనకు వ్యాపారస్థులకు నోటీసులు జారీ తడి పొడి చెత్త సేకరణకై ట్రాక్టర్ కు తగు ఏర్పాట్లు గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫామ్ సామాగ్రి కొనుగోలు ఐడిస్ ఇవ్వడం బ్లీచింగ్ కొనుగోలు నర్సరీ మొక్కల పంపిణి మొదలైన అంశాలపై చర్చించి తీర్మాణాలు చేయడం జరిగినది.కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాత్రికేయులు పెద్దలు తదితరులు గ్రామసభలో పాల్గొన్నారు.

# కాళేశ్వరంపై అబద్దాలు కట్టిపెట్టండి

### రంగనాయక సాగర్‌కు నీళ్లు ఎక్కడివి

### మంత్రి ఉత్తమ్ తదితరులపై హరీష్ రావు మండిపాటు

**సిద్దిపేట, అక్షిత న్యూస్:**

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తమ్‌కి జ్ఞానం ఉందో లేదో తెలియదని విమర్శించారు. కాళేశ్వరంతో ఒక ఎకరం పారలేదని కాంగ్రెస్ నేతలు అంటున్నారని.. ఈ ప్రాజెక్ట్‌లో భాగమైన రంగనాయక సాగర్ నుంచి ఇక్కడ పొలాలకు నీళ్లు వచ్చింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలోని గంగమ్మ దేవాలయ అమ్మవారి వార్షికోత్సవంలో హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రాజెక్ట్‌తో ఎలాంటి ఉపయోగం లేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని... మరి రాఘవాపూర్ చెరువులో నీళ్లు ఎక్కడివని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ గురించి అన్ని విషయాలు ప్రజలకు తెలుసునని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్‌తో ఉపయోగం లేదని అన్నోళ్లకి ఈ ఏడాది పండిన పంట తెలియదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం జలాలతో చెరువులు మత్తళ్లు పారుతున్నాయని తెలిపారు. గతంలో అన్నదాతలు ఒకరిని చూసి మరొకరు మిత్తికి పైసలు తెచ్చి పంటలు సాగు చేసేవారని చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వ తప్పిదాలతో రైతులు ఏడాదంతా ఇబ్బంది పడుతున్నారని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు చేసుకుని, కాళేశ్వరం ప్రాజెక్టుతో అనుసంధానం చేసుకున్నాం. కాలమైనా, కాకపోయినా కాళేశ్వరం నీళ్లతో రెండు పంటలు పండించుకుంటున్నాం. కొంతమంది మూర్ఖులు హైదరాబాద్‌లో కూర్చుని ఏం తెలియకుండా మాట్లాడుతున్నారు. మాజీ సీఎం కేసీఆర్ బతుకుదెరువు చూపించారు. రేవంత్ ప్రభుత్వం బతుకుదెరువును ఆగం చేసింది. ఈ రోజు కేసీఆర్ లేని లోటు- ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే కాలంలో బీఆర్ఎస్ రావాలని, మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని ప్రజలు కోరుకుంటు-న్నారు. రేవంత్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలకు ఏమైనా ప్రయోజనం ఉందా అని హరీష్‌రావు ప్రశ్నించారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో స్కామ్

### అధ:పాతాళానికి వెళ్తున్న గురుకులాలు

### ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష

### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, అక్షిత న్యూస్:**

ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్కామ్ చేస్తున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ ప్రభుత్వ పాలనలో గురుకులాలు అధ:పాతాళానికి వెళ్తున్నాయని ఆక్షేపించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం తన అనుచరులకు ఇచ్చే విధంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చాలామంది పేద పిల్లలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గాల పట్ల ఐఏఎస్ అలుగు వర్షిని వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. అందరికంటే పెద్ద మాదిగ,పెద్ద మాల తానే అని రేవంత్ రెడ్డి అంటారని.. కానీ పేద పిల్లలు టాయిలెట్స్ వాళ్లే కడుక్కోవాలని ఐఏఎస్ అధికారితో ఎలా చెప్పిస్తారని ప్రశ్నించారు. ఎస్సీలు ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని మాజీ సీఎం కేసీఆర్ గురుకులాలు ఏర్పాటు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తుచేశారు. రేవంత్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాల పట్ల వివక్షతో వ్యవహరిస్తోందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తల్లిదండ్రులను కూర్చోబెట్టి మాట్లాడలేని అధికారులను సాంఘిక సంక్షేమ శాఖలో ఎందుకు నియమించారని ప్రశ్నించారు. గురుకుల విద్యార్థిని ఆగసార నందినికి గోల్డ్ మెడల్ వస్తే సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నగదు ప్రోత్సాహం ఇవ్వరని నిలదీశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠశాల సిబ్బందిని తొలగిస్తున్నారని చెప్పుకొచ్చారు. గౌలిదొడ్డిలో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులను బయటకు పంపాలని ఆదేశాలు ఇచ్చారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నేతలం గురుకుల బాట చేపడితే తమను లోపలికి రానివ్వలేదని మండిపడ్డారు. ఇదేనా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం చేతిలో పట్టు-కుని చెబుతున్న రాజ్యాంగ నీతి అని ప్రశ్నించారు. సంపన్న వర్గాల పిల్లలకు ఒక రూల్ పేద పిల్లలకు ఒక రూలా అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నల వర్షం కురిపించారు. ఎస్సీలకు బాయ్స్, గర్ల్స్‌కు ఒకే చోట తరగతులు ఉండకూడదని ప్రభుత్వం అంటోందని.. అమ్మాయిలకు భువనగిరిలో సైనిక స్కూల్ ఏర్పాటు- చేస్తే దాన్ని ఎందుకు మూసివేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుందని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 30 గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలను కేసీఆర్ ఏర్పాటు-చేశారని గుర్తుచేశారు. ఈ రోజు డిగ్రీ కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కూడా కాలేదని అన్నారు. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీలు మూతపడే విధంగా రేవంత్ రెడ్డి, అలుగు వర్షిని కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. గురుకుల భవనాలు కట్టడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం స్థలం ఇచ్చిందని గుర్తుచేశారు. గురుకుల ఇంటర్ కాలేజీల్లో విద్యార్థులు ఫెయిల్ అయితే ప్రభుత్వం ఎందుకు సప్లమెంటరీ ఫీజు కట్టలేదని ప్రశ్నించారు. గురుకులాల విద్యార్థులు రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ దగ్గరకు వెళ్తే ఆయన ఏం చేయలేకపోయారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. గురుకులాల అసిస్టెంట్ కేర్ టేకర్స్‌ను అలుగు వర్షిని తొలగించారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో గురుకులాల్లో సమ్మర్ క్యాంపులు పెట్టారని.. రేవంత్‌రెడ్డి పాలనలో సమ్మర్ క్యాంపులను రద్దు చేశారని ధ్వజమెత్తారు. అందాల పోటీ-లకు వచ్చిన వారికి 30 తులాల బంగారం ఇవ్వడానికి రేవంత్ ప్రభుత్వానికి బడ్జెట్ వస్తుంది.. కానీ పేద పిల్లల చదువుకు మాత్రం బడ్జెట్ లేదా అని నిలదీశారు. గురుకులాల్లో ఔట్ సోర్సింగ్, పార్ట్ -టైమ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, ఎస్సీ ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ఎందుకు నిలదీయడం లేదని అడిగారు. కాంగ్రెస్‌లోని దళిత మంత్రులు, ఎమ్మెల్యేలు బానిస బతుకులు ఎందుకు బతుకుతున్నారని ప్రశ్నించారు. పేద ప్రజలపై బాధ్యత లేని అధికారులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. గురుకులాలు రాష్ట్రంలో ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించారు. గురుకులాలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్రంలో ఉందని చెప్పారు.

# పేదల సంక్షేమమే కూటమి లక్ష్యం

### సకాలంలో పెన్షన్లు ఇచ్చి ఆదుకుంటున్నాం

### దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపిలోనే పెన్షన్లు

### జూన్ 1 నుంచి రేషన్ షాపుల్లో సరుకులు

### గత ప్రభుత్వంలో అనేక అవతకతవకలు

### కోనసీమ పర్యటనలో సిఎం చంద్రబాబు



**కోనసీమ, అక్షిత న్యూస్:**

కూటమి ప్రభుత్వం పేదల పక్షమని, తమ లక్ష్యం వారిని ఆదుకోవడమేనని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పేదలను ఆదుకునేందుకు వీలుగు పెన్షన్ మొత్తాన్నిపెంచడమే గాకుండా సకాలంలో అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా ఇలాంటి సౌకర్యం లేదన్నారు. కోనసీమ జిల్లాలోని చెయ్యేరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం పర్యటించారు. కాట్రేనికోన మండలం చెయ్యేరులో లబ్ధిదారులకు సీఎం పెన్షన్లను పంపిణీ చేశారు. అనంతరం ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఒక రోజు ముందుగానే రాష్ట్రంలో పెన్షన్లు పంపిణీ చేశామని.. ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లోనే పెన్షన్లు ఇస్తున్నామని అన్నారు. ఇదీ.. పేదల కోసం ప్రభుత్వం పనిచేసే తీరు అని చెప్పుకొచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి రాగానే పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అన్నారు. 64 లక్షల మందికి ప్రతినెల 1వ తేదీనే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 90 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి అయినట్లు వెల్లడించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేస్తామన్నారు. రేషన్ వాహనాల పేరుతో అరాచకం చేశారని మండిపడ్డ సీఎం.. జూన్ 1నుంచి రేషన్ షాపుల్లో బియ్యం సరఫరా చేయనున్నట్లు-తెలిపారు. పేరుకు మాత్రమే డోర్ డెలివరీ అని.. ఆ బియ్యాన్ని అక్కడే తీసుకుని కాకినాడ పోర్టుకి ఎగుమతి చేశారని ఆరోపించారు.గత ప్రభుత్వంలో మాఫియా చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్టాన్రికి నేర చరితులు వచ్చారని.. దానికి రాజకీయ ముసుగు తొడిగారని వ్యాఖ్యలు చేశారు. ఆర్థిక ఉగ్రవాదులు సమాజాన్ని అతలాకుతలం చేయాలని అనుకుంటున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం పేదలకు కనీవినీ ఎరుగని రీతిలో సహాయం చేసిందన్నారు. రూ.34 వేల కోట్లు- పింఛన్ల కోసం ఇచ్చామని తెలిపారు. దేశంలో ఎక్కడా తమ ప్రభుత్వం ఇచ్చినట్లు- పెన్షన్లు ఇవ్వడం లేదని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పేదల కోసం ఆలోచించాలన్నారు. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్తులో పింఛన్లు పెంచుతామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం వితంతు పింఛన్లు ఇవ్వలేదని.. తాము వచ్చాక 71,380 మందికి పెన్షన్ ఇచ్చామన్నారు. ధనిక రాష్ట్రం మహారాష్ట్రలో పెన్షన్ రూ. 1000, తెలంగాణలో రూ.2500 మాత్రమే పింఛన్లు ఇస్తున్నారన్నారు. అధిక పెన్షన్ ఇచ్చే ఏ-కై-క రాష్ట్రం ఏపీ అని తెలిపారు. 3 నెలల పెన్షన్ ఒకేసారి తీసుకునే అవకాశం ఇచ్చామన్నారు. మెగా డీఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మంది వర్క్ ఫ్రమ్ హోమ్ కింద ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. ఉచిత సిలెండర్ల కోసం నాలుగు నెలలకోసారి అకౌంట్‌లో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. రూ.1200 కోట్లతో రాష్ట్రంలో రోడ్లు రిపేర్ చేశామన్నారు. 203 అన్నా క్యాంటీ-న్లో భోజనం అందిస్తున్నామన్నారు. రూ.1674 కోట్లు- పాత ధాన్యం బకాయిలు చెల్లించామని తెలిపారు. నియోజకవర్గంలో 10 వేల సోలార్ కనెక్షన్లు ఏర్పాటు- చేయకపోతే ఎమ్మెల్యే పవర్ కట్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ చాలా ప్రమాదకరమన్నారు. వైసీపీ ప్రభుత్వంలో విచ్చల విడిగా లభ్యమయ్యాయని మండిపడ్డారు. శాటిలైట్ డ్రోన్స్ ద్వారా గంజాయి నిర్మూలన చేస్తున్నామన్నారు. స్కూళ్లు తెరిచేలోగా ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని మరోసారి స్పష్టం చేశారు. దేశంలో దక్షిణాది రాష్టాల్ల్రో జనాభా తగ్గిపోయిందని.. రాష్ట్రంలో జనాభా పెరగాలన్నారు. జూన్ నుంచి అన్నదాత సుఖీభవ అమలు చేయనున్నట్లు- తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని అమలులోకి తీసుకురానున్నట్లు- చెప్పారు. కడప మహానాడులో తన జీవితంలో చూడని స్పందన చూశానని అన్నారు. ఎప్పటికీ ఈ ప్రభుత్వాన్ని నిలబెట్టు-కునే బాధ్యత ప్రజలదే అని చెప్పారు. మరో రెండు నెలల్లో అన్ని ప్రభుత్వ సేవలు వాట్సాప్ గవర్నెన్స్‌లో అందుబాటులోకి వస్తాయన్నారు. కోనసీమలో 1996 తుఫాన్ బీభత్స రోజులను గుర్తు చేసుకున్న సీఎం.. నాడు తాను స్వయంగా చేపట్టిన సహాయక చర్యల గురించి వివరించారు. అందరికీ సామాజిక న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఎవరికీ అన్యాయం జరగకుండా వర్గీకరణ చేస్తామని.. భవిష్యత్తులో జిల్లాల స్థాయిలోనూ రిజర్వేషన్లు ఉంటాయన్నారు. రాజకీయాలు చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. బాబాయి హత్యలోనూ రాజకీయం చేశారని... ఇప్పుడు కూడా అలాగే చేయాలని అనుకుంటు-న్నారని మండిపడ్డారు. టీ-టీ-డీలో అరాచకాలు చేస్తూ ప్రభుత్వం ఫెయిల్ అయిందని చెప్పాలని చూశారని.. -టె-క్నాలజీ వాడి తప్పులు బయటకు తీస్తామని వార్నింగ్ ఇచ్చారు. రాయలసీమలో ఎన్నికలు వస్తే బాంబులు అడిగేవారని.. ఇప్పుడు ముఠాలు లేవన్నారు. కోనసీమలో అంబేద్కర్ విగ్రహాలను దెబ్బ తీస్తూ.. విగ్రహాల రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కోనసీమ అనంతపురం కంటే వెనుకబడిపోయిందని అన్నారు.










www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# కూలీకి 150కోట్లు?

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై వయసు కూడా ప్రభావం చూపించలేకపోతున్నది. ఏడు పదులు దాటినా తలైవా ఇమేజ్ మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఆయన సినిమా విజయం సాధిస్తే ఆ ప్రభావం ఎలా ఉంటుందో ‘జైలర్’ సినిమాతో నిరూపణ అయ్యింది. 220కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 650కోట్లు వసూలు చేసి, రజనీకాంత్ స్టామినా ఏంటో తెలియజెప్పింది. ప్రస్తుతం ‘కూలీ’ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు రజనీ. ఆగస్ట్ 15న విడుదల కానున్న ఈ సినిమాకోసం కోట్లాదిమంది తలైవా అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే.. ‘కూలీ’ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త కోలీవుడ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ సినిమాలో నటించినందుకు గాను 150కోట్ల పారితోషికాన్ని రజనీకాంత్ అందుకున్నారనేది ఆ వార్త సారాంశం. ఇదే గనుక నిజమైతే.. ఇండియాలోనే రికార్డుగా నిలుస్తుందని అంటున్నారు. భాగస్వామ్యం, పర్సంటేజ్ విధానాలతో ప్రమేయం లేకుండా, కేవలం పారితోషికంగా మాత్రమే 150కోట్లు తీసుకోవడం దేశంలోనే రికార్డట. నిజానికి ఈ సినిమా బడ్జెట్ 375 కోట్లని తెలుస్తున్నది. అందులో రజనీ 150కోట్లు, లోకేష్ కనకరాజ్ 50కోట్లు పారితోషికాలను అందుకోగా, ఇతర పారితోషికాలు, సినిమా మేకింగ్‌కి మిగిలిన 275కోట్లు ఖర్చుపెడతారన్నమాట. మరో విషయం ఏంటంటే.. ఇప్పటికే ఈ సినిమాకు 240కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ జరిగిపోయింది. ఇంకా జరగాల్సిన బిజినెస్ చాలా ఉంది. మొత్తం మీద సినిమా నిర్మాత కళానిధి మారన్ ఇప్పటికే సేఫ్ జోన్‌లోకి వచ్చేశారన్నమాట. మరి తలైవానా మజాకా!



# లైక్ తెచ్చిన తంటా

సోషల్‌మీడియా పోస్ట్‌లకు సెలబ్రిటీలు కొట్టే లైక్‌లు కూడా వారికి చిక్కులు తెచ్చిపెడుతున్న ఉదంతాలు ఇటీవల ఎక్కువవుతున్నాయి. వర్ధమాన బాలీవుడ్ నటి అన్వీత్‌కౌర్ వీడియోకు భారత స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లి లైక్ కొట్టడం సోషల్‌మీడియాలో హాట్‌టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. తాజాగా బాలీవుడ్ నాయిక జాన్వీకపూర్ ఓ పోస్ట్‌కు కొట్టిన లైక్ ఆమెను ఇబ్బందుల్లో పడేసింది. వివరాల్లోకి వెళితే.. బాలీవుడ్ అగ్ర కథానాయికలు శ్రీదేవి, మాధురిదీక్షిత్‌లు నటించిన ‘బేటా’ ‘ఖుదా గవా’ చిత్రాలు 1992లో విడుదలయ్యాయి. ‘బేటా’ చిత్రానికి మాధురిదీక్షిత్ ఫిల్మ్‌ఫేర్ అవార్డు దక్కించుకుంది. ‘ఖుదా గవా’లో శ్రీదేవి డ్యూయల్ రోల్‌లో అద్భుతమైన పర్‌ఫార్మెన్స్ కనబరచినప్పటికీ ఆమెకు ఎలాంటి అవార్డు రాలేదు. ఇదే విషయంపై ఓ ఇన్‌స్టాగ్రామ్ యూజర్ రీల్‌ను రూపొందించాడు.





# చర్యకు ప్రతిచర్య తప్పదు

వరలక్ష్మీ శరత్‌కుమార్ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్న హారర్ థ్రిల్లర్ ‘పోలీస్ కంప్లెయింట్’. సంజీవ్ మేగోటి దర్శకుడు. సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణ దశలో ఉంది. ఈ సినిమాలో సూపర్‌స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేశామని ఈ పాట సినిమాకు మెయిన్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. సూపర్‌స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా నేడు వరలక్ష్మీ శరత్‌కుమార్ ఫస్ట్‌లుక్‌ని లాంచ్ చేశామని, మనం చేసే చర్యకు ప్రతి చర్య కచ్చితంగా ఉంటుందనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కుతున్నదని, హారర్, థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో ఇదొక వినూత్న ప్రయత్నమని మేకర్స్ తెలిపారు. నవీన్‌చంద్ర, కృష్ణసాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఎస్.ఎన్.హరీష్, సంగీతం: ఆరోహణ సుధీంద్ర, సుధాకర్ మారియో, సంజీవ్ మేగోటి.




# ‘థగ్‌లైఫ్’పై కర్ణాటకలో నిషేధం

## క్షమాపణకు కమల్ ససేమిరా

అగ్ర నటుడు కమల్‌హాసన్ తాజా చిత్రం ‘థగ్‌లైఫ్’ ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఓ ప్రకటనలో పేర్కొంది. ఇటీవల బెంగళూరులో నిర్వహించిన ‘థగ్‌లైఫ్’ ఈవెంట్‌లో తమిళ భాష నుంచే కన్నడం పుట్టిందని కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కర్ణాటక రక్షణ వేదికతో పాటు పలు ప్రజా సంఘాలు కమల్ హాసన్ వ్యాఖ్యలపై భగ్గుమన్నాయి. ఈ నెల 30లోగా కమల్‌హాసన్ క్షమాపణలు చెప్పకపోతే ‘థగ్‌లైఫ్’ను బహిష్కరిస్తామని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అల్టిమేటం జారీచేసింది. తాము విధించిన డెడ్‌లైన్ ముగిసినా కమల్‌హాసన్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో ‘థగ్‌లైఫ్’ చిత్రాన్ని బ్యాన్ చేస్తున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ వివాదంపై క్షమాపణ చెప్పడానికి కమల్‌హాసన్ నిరాకరించారు. తప్పు చేస్తేనే తాను క్షమాపణలు చెబుతానని తాజా ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ‘గతంలో కూడా నా మీద ఇలాంటి బెదిరింపులు చాలానే వచ్చాయి. తప్పుచేయని పక్షంలో నేను అస్సలు క్షమాపణలు చెప్పను. ఇది నా జీవన విధానం. నేను ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని, చట్టాన్ని నమ్ముతాను’ అని కమల్‌హాసన్ స్పష్టం చేశారు. మణిరత్నం డైరెక్ట్ చేసిన ‘థగ్‌లైఫ్’ జూన్ 5న విడుదలకానుంది.



# సూర్య డ్యూయల్ రోల్?

తమిళ స్టార్ హీరో సూర్యకు ద్విపాత్రాభినయం కొత్తేమి కాదు. ఇప్పటికే ఆయన పలు చిత్రాల్లో డ్యూయల్ రోల్స్‌లో మెప్పించారు. తాజాగా ఆయన మరోమారు ద్విపాత్రాభినయంలో కనిపించబోతున్నారని తెలిసింది. వివరాల్లోకి వెళితే.. సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల లాంఛనంగా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ సినిమా అప్‌డేట్స్ కోసం సూర్య అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో సూర్య డ్యూయల్ రోల్‌లో కనిపిస్తారట. ఈ రెండు పాత్రలు భిన్న కోణాల్లో సాగుతాయని, ఓ క్యారెక్టర్ నెగెటివ్‌గా ఉంటుందని చెబుతున్నారు. రాబరీ నేపథ్యంలో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని సమాచారం.

# తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలకు ఏర్పాట్ల పరిశీలన...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జూన్ 2వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లను డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, వేడుకలు, ప్రముఖులు, మీడియా, అతిథుల కోసం ఏర్పాటు చేసే సీటింగ్ గ్యాలరీ ప్రాంతాన్ని పర్యవేక్షించారు. డయాస్, అలంకరణ, మైక్, స్పీకర్స్, తాగునీరు, తదితరాలపై పలు సూచనలు చేశారు. ఈ మేరకు



పోలీసుల గౌరవ వందనం, బ్యాండ్, బందోబస్తుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలు అట్టహాసంగా జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఆర్డీఓ గోపీరామ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్ రావు, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏవో మన్సూర్, ఇతర సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

## నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం

## ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం

## భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ

**భోపాల్, అక్షిత ప్రతినిధి:**

పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశనాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇఃూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు. భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇండౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు. మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.









Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌కు అంగన్వాడీలు రెడీ



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 1 జూన్ 2025 పేజీలు : 8


# 3 నుంచి రెవిన్యూ సదస్సులు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు

వార్త 8లో




## జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

వార్త 8లో

## సీడ్స్ దుకాణాల తనిఖీ

**మిర్యాలగూడ, మే 31 అక్షిత ప్రతినిధి**

:మిర్యాలగూడ మండలం పరిధిలోని కిసాన్ సీడ్స్ రైతు మిత్ర సీడ్స్ కొన్ని పట్టణ పరిధిలోని విత్తన దుకాణాలను ఇంటర్నల్ స్క్వేర్స్ టాస్క్ ఫోర్స్ ఆఫీసర్ వై.గిరిప్రసాద్ శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు తమ దుకాణాలలో రేట్ల పట్టిక స్టాక్ బోర్డులు స్టాక్ రిజిస్టర్లు అన్నీ విధిగా నిర్వహించాలని రైతులకు విక్రయ రసీదు తప్పకుండా ఇవ్వాలని సూచించారు. వారితో మిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇన్చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ధీరావత్ సైదా నాయక్ ఉన్నారు.



# రైతుల వద్దకు ... శాస్త్రవేత్తలు




వార్త 2లో




## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

వార్త 8లో

# 3 నుంచి రెవిన్యూ సదస్సులు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 3 నుండి 20 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. శనివారం ఆమె ఉదయాదిత్య భవన్లో తహసీల్దార్లు , సర్వేయర్లు, సీనియర్ ,జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో రెవెన్యూ సదస్సుల నిర్వహణ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ సేవలను సరళతరం చేయడం, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నదని, అంతేకాక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం-2025 ను పకడ్బందీగా అమలు చేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించే వివరాలను ముందుగానే ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని, ఆయా గ్రామాలలో నిర్వహించే సదస్సులకు ఒక రోజు ముందే టాం,టాం ద్వారా ప్రచారం కల్పించాలని, అంతేకాక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, వాట్సాప్ ల ద్వారా ప్రచారం చేయాలన్నారు. రెవెన్యూ సదస్సులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని, ప్రతిరోజు సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో ఆ రోజు వచ్చిన దరఖాస్తులపై చర్చించాలని తెలిపారు. దరఖాస్తుల డేటా కోసం ప్రత్యేకంగా డేటా ఎంట్రీ ఆపరేటర్ ను నియమించాలన్నారు.రెవెన్యూ సదస్సుల నిర్వహణకు గాను ప్రతి మండలంలో రెండు బృందాలుగా ఏర్పడి ఒక బృందానికి తహసిల్దార్,మరో బృందానికి నాయబ్ తహసీల్దార్ నాయకత్వం వహించాలని, బృందంలో ఆర్ ఐ, సర్వేయర్, సీనియర్,జూనియర్ అసిస్టెంట్ ,డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉండేలా చూడాలన్నారు. రెవెన్యూసదస్సులు నిర్వహించే చోట టెంటు, కుర్చీలు, ఫ్లెక్సీ బ్యానర్ లు ,హెల్ప్ డెస్క్ లు ,దరఖాస్తులు స్వీకరించేందుకు దరఖాస్తుల స్వీకరణ కేంద్రం , సరిపోయినన్ని ప్రింటు దరఖాస్తులు, భూములకు సంబంధించిన అన్ని రిజిస్టర్ లను వెంట తీసుకు వెళ్లాలని చెప్పారు. దరఖాస్తు స్వీకరించిన తర్వాత దరఖాస్తుదారులకు రశీదు ఇవ్వాలని, దరఖాస్తులను ఆయా కేటగిరీల వారీగా విభజించి ప్రతిరోజు దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. అంతేకాక చిన్న మండలాలలో దరఖాస్తులు తక్కువగా వచ్చిన చోట చదివి సిద్ధంగా ఉంచుకోవాలని, దరఖాస్తులు అన్నింటిని జాగ్రత్తగా భద్రపరచాలని అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్ని రిజిస్టర్లు జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇతర రెవెన్యూ అంశాలను సమీక్షిస్తూ...రాష్ట్ర ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు మాసాల కు సంబంధించి రేషన్ బియ్యాన్ని ఒకేసారి లబ్ధిదారులకు ఇవ్వాలని ఆదేశించినందున 3 నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిస్తున్నారని, తహసిల్దార్లు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, రేషన్ బియ్యాన్ని చౌక ధరల దుకాణాల లోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలని, 3 నెలల బియ్యం పంపిణీ విషయాన్ని అందరికీ తెలియజేసి తీసుకు వెళ్ళాలా చూడాలని కోరారు. బియ్యం అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ విషయంపై తక్షణమే డీలర్లతో సమావేశం నిర్వహించాలని ,సన్న బియ్యం పంపిణీపై ఎట్టి పరిస్థితులలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 2 న గ్రామస్థాయి మొదలుకొని, జిల్లా కేంద్రం వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు . రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై ముందే గ్రామాలలో ప్రచారం చేయాలని చెప్పారు. దరఖాస్తులను ఏవిధంగా పూరించాలో వివరించారు.ప్రతి దరఖాస్తుకు గ్రామాల వారిగా రసీదు ఇవ్వాలని, దరఖాస్తులు కేటగిరీ వారీగా విభజించుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కార్యాలయం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులు, ప్రజావాణి ఫిర్యాదులు, కోర్టు కేసులు, ప్రజావాణి పిటిషన్లు, ఎలక్షన్ కు సంబంధించిన విషయాలపై సమీక్షించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,నల్గొండ ఆర్ డిఓ అశోక్ రెడ్డి ,దేవరకొండ ఆర్ డిఓ రమణారెడ్డిలు మాట్లాడారు. పైలెట్ మండలం నకిరేకల్ తహసిల్దార్ జహీర్ నకిరేకల్ మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల అనుభవాలను సమావేశానికి హాజరైన వారికి తెలియజేశారు.



# రైతుల వద్దకు ... శాస్త్రవేత్తలు

**మిర్యాలగూడ మే 31 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలంలోని జప్తివీరప్పగూడెం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రయోగశాల నుంచి భూమికి అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 29 నుంచి జూన్ 12 వరకు రైతుల వద్దకే వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాదు ఐసిఏఆర్ శాస్త్రవేత్తలు, కేవికే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బృందాలుగా ఏర్పడి గ్రామాలలో రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. కేవీకే సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ మాట్లాడుతూ వానకాలంకి అనువైన పంటలు, అధిక దిగుబడినిచ్చే విత్తన రకాలు, ఎరువుల యాజమాన్య పద్ధతలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ, భూసార పరీక్షలు, డ్రోన్ వినియోగం, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే నేరుగా విత్తే వరి సాగు గురించి వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. తదుపరి ప్రస్తుతం రైతులు ఒకే పంటపై ఆధార పడకుండా ఇతర మార్గాలైన పట్టు పరిశ్రమపై మొగ్గు చూపాలని కోరారు. అలాగే భారతదేశంలో 50 శాతానికి పైగా జనాభా వ్యవసాయం పైన ఆధారపడి ఉందని కావున వ్యవసాయంలో తీసుకువచ్చే కొత్త శాస్త్రీయ పద్ధతులను రైతులు ఉపయోగిస్తే ఎంతో




లాభదాయకమని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎఎఆర్ఎం హైదరాబాద్, ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ జిఆర్.రామకృష్ణమూర్తి మాట్లాడుతూ భారత జనాభా రోజు రోజుకి పెరిగిపోవడం వలన ఆహార భద్రతపై కేంద్రం దృష్టి సారించి రైతులకు ఉపయోగపడే స్కీములను సబ్సిడీలను అందిస్తుందన్నారు. రైతులు అందరూ కేవలం ఒకే పంటపై ఆధార పడకుండా సమగ్ర వ్యవసాయ విధానంలో భాగంగా వరితో పాటు, కూరగాయలు, పండ్ల మొక్కలు, పెరటి కోళ్లు, పశువులు, చేపల పెంపకం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఎన్ఎఎఆర్ఎం సైంటిస్టు డాక్టర్ యామిని మాట్లాడుతూ హానికర పురుగుమందులు, ఎరువులను వాడకుండా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ఎలాంటి హాని లేకుండా వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి షఫీ, 40 మంది రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి..జిల్లా కలెక్టర్.

**వరంగల్, అక్షిత బ్యూరో:**



జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించిన సమన్వయ సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి పాల్గొని రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా, అట్టహాసంగా నిర్వహించేందుకు అన్నిశాఖల సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఖుషి మహల్ లో ఏర్పాటు చేయనున్న జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారికంగా నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నా యని, ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి రానున్న సందర్భంగా పకడ్బందీ ఏర్పాటు చేయవలసిందిగా సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి , వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి హౌసింగ్ పీడీ గణపతి డిఆర్డిఓ కౌసల్య దేవి , వరంగల్ మరియు ఖిలా వరంగల్ తాసిల్దార్లు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి 17 వరకు రెవిన్యూ సదస్సులు

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి తహసిల్దార్ శేషగిరిరావు

**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలో ఉన్న అన్ని రెవిన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 17 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ శేషగిరిరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తహశీల్దార్, నాయబ్ తహశీల్దార్ ఆధ్వర్యంలో జరిగే సదస్సుల్లో రైతుల సమస్యలు, దరఖాస్తులను స్వయంగా స్వీకరించనున్నట్లు చెప్పారు. అడ్డగూడూరు మండలంలో 11 రెవిన్యూ గ్రామాలు ఉండగా జూన్ 3న చిన్నపడిశాల, ధర్మారం 4 , జానకీపురం 5 , చౌళ్ళరామారం 6, డి.రేపాక 9, చిర్రగూడూరు 10, వెల్దేవి 11, కోటమర్తి 12, కంచనపెల్లి 13, గట్టుసింగారం 16, అడ్డగూడూరు 17 తేదీల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

## బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మౌలాలి

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు మాడ్గులపల్లి మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు షేక్ మౌలాలి అన్నారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2 సోమవారం ఉదయం 9:30 గంటలకు మండల కేంద్రంలో జాతీయ జెండాతో పాటు బిఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. మాడ్గులపల్లి మండల పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల,గ్రామ,కమిటీలు,పార్టీ అనుబంధ సంఘాల కమిటీల ముఖ్య కార్యకర్తలు, సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు.



# పేదింటి పెళ్లికి పెద్దన్నల ఆర్థిక సాయం అందించిన: కోడూరు శివకుమార్ గౌడ్...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ రాములు గారి కూతురు కల్పన సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా... 5000/- ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన... కోడూరు శివకుమార్ గౌడ్ రేక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడు కు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. వివాహానికి హాజరైన... వారిలో పసుల శ్రీనివాస్, పిట్టల ఇస్తారి, కురాము కనకయ్య, కురాము భాస్కర్, పాతకోటి సత్యయ్య, ఖురాము రాములు, పసుల పరశురాములు, కురామ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రపురం లో మెగా హెల్త్ క్యాంపు...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, రామచంద్రాపురం గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించబడిన ఉచిత మెగా వైద్య శిబిరంలో రామచంద్రాపురం గ్రామంలోని ప్రజలే కాకుండా పక్క గ్రామాల నుండి కూడా జనాలు వచ్చి తమ ఆరోగ్య సమస్యలు వివరించి, తగిన పరీక్షలు చేయించుకొని మెడిసిన్స్ తీసుకోవడం జరిగింది. సర్జరీ అవసరం ఉన్న పేషెంట్ లకు తదుపరి పూర్తి ఉచిత వైద్య చికిత్స కోసం కూడా ఏర్పాట్లు చేయడం జరిగింది. శనివారం రోజుల్లో వైద్యం కార్పొరేట్ హాస్పిటలలో ఖరీదైన నేపథ్యంలో వాస్విక్ ఫౌండేషన్ వారు గ్రామాలలోని వృద్ధ వ్యాధిగ్రస్తులకు, అలాగే నిరుపేద వారికోసం ఇలా పూర్తి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం ఎంతో మేలు చేస్తుందని ప్రజలు అన్నారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ గారు, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి గారి సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందం అని ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఈ ఉచిత మెగా మల్టీ మెడికల్ క్యాంప్ లో వాస్విక్ ఫౌండేషన్జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, రామచంద్రాపురం గ్రామంలో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో నిర్వహించబడిన ఉచిత మెగా వైద్య శిబిరంలో రామచంద్రాపురం గ్రామంలోని ప్రజలే కాకుండా పక్క గ్రామాల నుండి కూడా జనాలు వచ్చి తమ ఆరోగ్య సమస్యలు వివరించి, తగిన పరీక్షలు చేయించుకొని మెడిసిన్స్ తీసుకోవడం జరిగింది. సర్జరీ అవసరం ఉన్న పేషెంట్ లకు తదుపరి పూర్తి ఉచిత వైద్య చికిత్స కోసం కూడా ఏర్పాట్లు చేయడం జరిగింది.

ఈ రోజుల్లో వైద్యం కార్పొరేట్ హాస్పిటలలో ఖరీదైన నేపథ్యంలో వాస్విక్ ఫౌండేషన్ వారు గ్రామాలలోని వృద్ధ వ్యాధిగ్రస్తులకు, అలాగే నిరుపేద వారికోసం ఇలా పూర్తి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం ఎంతో మేలు చేస్తుందని ప్రజలు అన్నారు.

వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ గారు, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి గారి సహకారంతో ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవడం ఎంతో ఆనందం అని ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ఈ ఉచిత మెగా మల్టీ మెడికల్ క్యాంప్ లో వాస్విక్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ అముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సి రెడ్డి,మహేందర్ వర్మ మరియు పాల్గొన్నారు. ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ అముదాల భూపాల్ రెడ్డి, నూకల నర్సి రెడ్డి,మహేందర్ వర్మ మరియు పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

## మాడ్గులపల్లి గ్రామపంచాయితీ కి 81 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్





**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

అర్హులైన ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందిస్తుందని గృహ నిర్మాణ శాఖ నల్లగొండ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ రాజ్ కుమార్ అన్నారు. శనివారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు స్థానిక నాయకులకు కొలిసిన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు అనుగుణంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టి సకాలంలో పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి గృహ నిర్మాణ శాఖ మూడు దశలలో బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం లో భాగంగా మాడ్గులపల్లి గ్రామ పంచాయతీ కి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో 81 ఇల్లు మంజూరు కావడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ ఇంటి నిర్మాణం పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి తాజా మాజీ జడ్పీటీసి పుల్లెంల సైదులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న గౌడ్, గృహ నిర్మాణ శాఖ డిఈ రామనరసింహరెడ్డి, ఎఈ జ్యోతిరెడ్డి గ్రామ పంచాయితీ కార్యదర్శి షేక్ ఖాసిం, స్థానిక నాయకులు ఆరూరి నరేష్, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, లతో పాటు గ్రామ పంచాయతీ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బద్మాషులు చిత్ర బృందం సందడి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో శనివారం బద్మాషులు సినిమా చిత్ర బృందం సందడి చేసింది. పట్టణంలోని రాఘవ థియేటర్ వద్దకు వెళ్లి ప్రేక్షకులతో ముచ్చటించింది. తొలుత స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో జూన్ 6న విడుదల కాబోతున్న బద్మాషులు సినిమా బ్రోచర్లను విడుదల చేశారు. కథానాయకులు చింతల మహేష్,





విద్యాసాగర్ కారంపూరి, మురళీధర్ గౌడ్, దర్శకుడు శంకర్ చేగూరిలు సినిమాలోని సంభాషణలను చెప్పి ప్రేక్షకులను కొంతసేపు అలరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బద్మాషులు సినిమా ప్రమోషల్ సాంగ్ జిందగీ బిలాలే సాంగ్ విడుదల చేయడం జరిగిందని సాంగ్‌కు, సినిమా టీజర్ కు మంచి రెస్పాన్స్ వస్తుందన్నారు. మహేష్ చింతల, విద్యాసాగర్ కారంపురి, మురళీధర్ గౌడ్ లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం బద్మాషులు శంకర్ చేగూరి దర్శకత్వంలో బి.బాలకృష్ణ, ఇ.రామశంకర్ నిర్మించారని తెలిపారు. ఇది మన ఊరి కథ అనే విధంగా ఈ చిత్రంలో పాత్రలు చాలా సహజంగా ఉంటాయని అన్నారు డైరెక్టర్ శంకర్ చేగూరి. వంద శాతం జనాలను రెండు గంటలు నవ్వించాలనే ఉద్దేశ్యంతో బద్మాషులు చిత్రాన్ని తెరకెక్కించారని తెలిపారు.తమ సినిమాని జూన్ 6న థియేటర్లో చూసి ప్రేక్షకులు విజయవంతం చేయాలని కోరారు. కథానాయకుడిగా నటించిన మహేష్ చింతల ఇదే నియోజకవర్గంలోని అడవిదేవులపల్లి మండలానికి చెందిన వ్యక్తి కావడం, అతను మిర్యాలగూడలోనే విద్యాభ్యాసం చేయడంతో అతని మిత్రులంతా మహేష్ ను ఘనంగా సన్మానించారు. సినిమా విజయవంతమై మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



# ప్రజల కోసం పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసే పార్టీ సీపీఐ ఒక్కటే

## -సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్




చేర్యాల, అక్షిత ప్రతినిధి: కార్మికుల కోసం పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది సీపీఐ పార్టీ మాత్రమేనని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. శనివారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేర్యాల మండల 13వ మహాసభలు చేర్యాల పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలోని హనుమాన్ ఆలయం నుండి సిపిఐ పార్టీ, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ర్యాలీగా బయలుదేరి షాదిఖాన ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు సిపిఐ మండల నాయకుడు కత్తుల భాస్కర్ రెడ్డి, అరిగే కావ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆనాటి భారత స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలలో కీలక పాత్ర వహించి సిపిఐ పార్టీ ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్టీ పూర్వవైభవం తెచ్చే విధంగా అందరూ కష్టపడాలని అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ మాట్లాడుతూ.. చేర్యాల ప్రాంతంలో జరిగిన అనేక ప్రజా సమస్యలపై, రాజకీయ నాయకులు చేసిన అవినీతి పనులపై, మరియు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల పంపకాల విషయాల్లో అధికారులతో, నాయకులతో కొట్లాడి పేద ప్రజలకు మేలు చేశామన్నారు. ఈ దేశంలో, రాష్ట్రంలో ప్రజల కోసం పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసేది ఒక్క సిపిఐ పార్టీ మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నబోయిన మమత, కత్తుల భాస్కర్ రెడ్డి, జంగిలి యాదగిరి, కుడిక్యాల బాల్మోహన్, వలబోజు నరసింహాచారి, జెర్రిపోతుల జనార్ధన్, రామగల్ల నరేష్, అరిగే కావ్య, నంగి కనకయ్య, ఈరి భూమయ్య, గూడెపు సుదర్శన్, పోషబోయిన పరమ శేఖర్, పొన్నబోయిన శ్రీనివాస్, కర్రే అంజనేయులు, సత్తాల మహేష్, పొన్నబోయిన మహేందర్, బూరుగు సత్తయ్య, బండారి సిద్దయ్య, కడుదూరి పుల్లారెడ్డి, ఇర్రి బాల్ రెడ్డి, మనేపల్లి కిష్టయ్య, ఇమ్మడి శ్రీనివాస్, నంగి సత్తయ్య, బంగారు ప్రేమ్ కుమార్, బూర సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీకాంత్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్ సి ఐ కాలనీ నుండి మియాపూర్ విలేజ్ వరకు చేపట్టినటువంటి భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులను స్థానిక నాయకులతో కలసి పరిశీలించిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ



సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎఫ్ సి ఐ కాలనీ నుండి మియాపూర్ విలేజ్ వరకు చేపటినటువంటి భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులను స్థానిక నాయకులతో కలసి పరిశీలించడం జరిగినదని, డ్రైనేజీ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేయడం జరిగినది అని,మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తిలలో ఎలాంటి సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు, డ్రైనేజీ మంజీరా మంచినీటి సరఫరా కొరత వంటి తదితర సమస్యలపై అప్రమత్తంగా ఉంటామని, డివిజన్ పరిధిలోని ప్రతికాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, మియాపూర్ డివిజన్ ప్రజలకు, అందుబాటులో ఉంటూ రోడ్లు,డ్రైనేజి, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేశ్వరరావు, డి.ఎస్,ఆర్,కె ప్రసాద్, మహమ్మద్ ఖాజా, సాంబయ్య, మూర్తి, పుల్లారావు, పాల్గొన్నారు.

# వీధిదీపాలను అమర్చేపనులను వేగవంతం చేయాలి..



## మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ విజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో నూతన వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) ను అమరుస్తున్న పనితీరును జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం అధికారులు,స్థానిక నాయకులు,కాలనీ వాసులతో కలసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో నూతన వీధిదీపాలు (స్ట్రీట్ లైట్స్)ను అమరుస్తున్న పనితీరును స్థానికనాయకులు, కాలనీవాసులతో కలసి పరిశీలించడం జరిగినది అని, మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలలో విడతల వారీగా నూతన విధి దీపాలను (స్ట్రీట్ లైట్స్) ను ఏర్పాటు చేస్తామని,కాలనీల వారీగా నూతన వీధి దీపాలు అమర్చడం జరుగుతుందని, ప్రతి కాలనీలలో పనిచేయని విధి దీపాలను పునరుద్ధరిస్తూ విధి దీపాలను అమర్చే పనులను వేగవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు, డివిజన్ పరిధిలోని ఏదైన కాలనీలలో విధి దీపాల సమస్య ఉన్నట్లు అయితే తమ దృష్టికి తీసుకువస్తే సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామన్నారు, ముఖ్యంగా తాను మియాపూర్ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని, డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహాకారంతో డివిజన్ను అన్ని రంగాల్లో అభివృద్ధిచేస్తామని ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ విభాగం డి ఈ లక్ష్మీప్రియ , స్ట్రీట్ లైట్స్ సూపర్ వైజర్ శ్రీనివాస్, స్థానిక నాయకులు లక్ష్మణ్, జితేందర్,కుమార్,మహమ్మద్ ఖాజా, రాజు, లక్ష్మణ్, ఖాజా, కల్పన, షఫీ,పలువురు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మేధాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన బాలగంగాధర్ తిలక్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం కిన్నెరసాని థియేటర్ సమీపంలో టీఎన్జీవోస్ హొమ్ నందు మేధాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్ అండ్ టీ స్టాల్ ను ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు 3 టౌన్ ఏరియా కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి పొందేందుకు ఎక్కువ ఆసక్తి చూపటం హర్షిణియమన్నారు. కూచిపూడి ఉదయ్ కిరణ్ కష్టించి పనిచేసే వ్యాపార ధోరణి యువతలో కనిపించడం శుభ పరిణామని ఆయన తెలిపారు. మేధాన్ష్ క్యారమ్స్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మంచి వృద్ధిలోకి రావాలని తిలక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ నగర అధ్యక్షుడు ప్రభాకర చారీ ఖమ్మం నగర ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవత్ శంకర్ నాయక్ మరియు 290 బూత్ ఇంచార్జి కూచిపూడి ముద్దుకృష్ణ కేతేపల్లి సంజయ్ కూచిపూడి శ్రీనివాసరావు తుపాకుల ప్రసాద్ కూచిపూడి నాగరాజు పాతకోటి వాసు కొల్లి శరత్ మల్లెల్లి దుర్గాప్రసాద్ వినయ్ పృధ్వీ రాజ్ దేశబోయిన ప్రసాద్ దుంపల నాగరాజు టి పాల్గొన్నారు.

# జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందాం

## –టీజేఎస్ జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకుందాం చేయాలని పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ పిలుపునిచ్చారు. త్యాగాల పునాదుల మీద సబ్బండ వర్గాలు ఏకమై నాటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వంచి సాధించుకున్న తెలంగాణను గత పదేళ్లుగా టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కాకుండా దొరికిన కాడికి ప్రభుత్వ సంపదను దోచేసి అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ సమైక్యవాదుల కంటే ఉద్యమకారుల పట్ల కడు దుర్మార్గంగా వ్యవహరించిందు కేసీఆర్ పాలన వల్ల అభివృద్ధి కుంటుపడి అప్పులు ఇప్పటికుప్పుడిగా చేసి చేతికి అంది వరకు సంపదను దండుకొని ప్రస్తుత కాంగ్రెస్ పాలనను కించపరచడం తులనాడే విధంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పాలనను వంచనకు గురి చేసి తులనాడుతున్నారు ప్రొఫెసర్ కోదండరాం సారథ్యంలో నాడు ఏర్పడ్డ టీజేఏసీ నేతృత్వంలో కలిసొచ్చే పార్టీలను మరియు ప్రజా సంఘాలను కలుపుకొని తెలంగాణను సాధించుకుంటే కేసిఆర్ చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణను తాను ఒక్కడే సాధించానని పెడబొబ్బలు పెడుతూ ఉద్యమకారులను కించపరుస్తున్నాడు తెలంగాణ వాదులారా ఉద్యమకారులారా జూన్ 2 న తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని టీజేఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో (ఖానాపురం హవేలీ ప్రశాంతి నగర్ రోడ్ నెంబర్ 17)ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఖమ్మం నగర బాద్యులు షేక్ మహబూబ్ పాషా కొరకొప్పు డేవిడ్ పాల్గొన్నారు.



# ప్రసన్న ఉన్నత విద్యకు సుమన్ టివి, హెల్పింగ్ హ్యాండ్

## ఇంటర్ నుంచి ఉన్నత విద్య పూర్తికి ఆర్థిక చేయూత

## తహశీల్దార్ హేమలత చేతుల మీదుగా ఆర్థిక సహాయం చెక్కును



## అందించిన సుమన్ టివి యాజమాన్యం

## అభినందించిన వేములపల్లి పుర ప్రముఖులు

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

పసితనంలోనే తల్లిదండ్రులను కోల్పోయి నాయనమ్మ నీడలో పెరిగిన పేదింటి బిడ్డ పుట్టల ప్రసన్న కన్న తల్లిదండ్రుల ప్రేమను పొందలేక పోయినప్పటికి చదువుల తల్లి సరస్వతి దేవి కరుణాకటాక్షంతో ప్రభుత్వ పాఠశాలలో పట్టుదలతో విద్యానభ్యశించి పదవతరగతి పరీక్ష ఫలితాలలో 600గాను 563 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. ప్రసన్న పట్టుదల, ప్రతిభను అభినందించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ తన సొంత ఖర్చులతో విమానం టికెట్ ఇప్పించి మూడు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం విజ్ఞాన విహార యాత్రకు పంపించి ప్రసన్న కోరికను సాకారం చేయడం జరిగింది. తల్లిదండ్రుల ప్రేమానురాగాలకు దూరమైన పుట్టల ప్రసన్నకు సరస్వతి దేవి చేరదీసినప్పటికి ఉన్నత చదువులు చదవడానికి లక్ష్మీదేవి అనుగ్రహం పొందలేక ఆర్థిక ఇబ్బందులతో తనలో తానే మదనపడుతుంది. ప్రసన్న పరిస్థితిని తెలుసుకున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి, స్థానిక గ్రామ పంచాయితీ తాజా మాజీ వార్డు సభ్యుడు పుట్టల సందీప్ మాదిగ ప్రసన్న కుటుంబ ఆర్థిక పరిస్థితిని భద్రాద్రి కొత్తగూడెంజిల్లా భద్రాచలం నివాసి పుట్టల ప్రసాద్ కు వివరించడం జరిగింది. ప్రసన్న పై చదువుల విషయం సుమన్ టీవీ యజమాన్యం దృష్టికి తీసుకొని వెళ్లడంతో చదువులతల్లి పుట్టల ప్రసన్న ఇంటర్మీడియేట్ విద్యతో పాటు భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమయ్యే అన్ని రకాల సహాయ సహకారం అందించేందుకు అంగీకరించడం జరిగింది. ఈ మేరకు శనివారం సుమన్ టీవీ యజమాన్యం, మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లిలో పుట్టల ప్రసన్నను కలిసి ఆమె ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం చెక్కును గ్రామ పుర ప్రముఖుల సమక్షంలో మండల తహసిల్దార్ హేమలత చేతుల మీదుగా విద్యార్థికి అందజేయడం జరిగింది. పేదింటి బిడ్డకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు సామాజిక దృక్పథంతో ముందుకు వచ్చిన సుమన్ టీవి యాజమాన్యానికి, మేనేజింగ్ డైరెక్టర్, హెల్పింగ్ హ్యాండ్స్ మొబైల్ టీం సభ్యులకు సహకరించిన పుట్టల ప్రసాద్ లకు వేములపల్లి గ్రామప్రజల పక్షాన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి బోయినపల్లి రవీందర్, రెవిన్యూ ఇన్స్ పెక్టర్ లు మహేందర్ రెడ్డి, స్పందన, దైద సైదులులతో పాటు ప్రసన్న కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

## మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

## ఆరుట్లలో స్కై ఫైవ్ ఫోటో స్టూడియో ప్రారంభం

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శనివారం నాడు ఆరుట్ల గ్రామంలో బైకని శ్రీకాంత్ యాదవ్ ఏర్పాటు చేసిన స్కై ఫైవ్ ఫోటో స్టూడియోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఏదైనా రంగాన్ని ఎంచుకొని ఆయా రంగాల్లో ఉన్నతంగా రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ గ్రామస్తులు మాడ్గుల కృష్ణ మార సురేష్ ఎన్నిదుల సురేష్ వస్పరి కుమార్ దాసరమోని రమేష్ చెరుకు నర్సింహా కంబాలపల్లి బుగ్గరాములు దాసరమోని అశోక్ బైకని జంగయ్య బైకని ఐలయ్య సిద్దగోని రమేష్ నూకం జంగయ్య బైకని అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

## పొగాకు వ్యతిరేక దినోత్సవం..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ముద్రించిన పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన వచ్చే ఆరోగ్య సమస్యలతో పాటు జరిగే అనర్థాలను తెలియజేసే గోడ పత్రిక ను ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సి. హెచ్. వై శ్రీనివాస కుమార్ ఏసీపీ మియాపూర్ చే గోడ పత్రికను ఆవిష్కరించి తదనంతరం మాట్లాడుతూ 31మే 1988 నుండి ప్రపంచ ఆరోగ్య సంస్థవారు 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఒక నినాదంతో నిర్వహించుచున్నారు. ఈ సంవత్సరపు నినాదం 'అప్పీలును బహిర్గతం చేయడం : పొగాకు పరిశ్రమ వ్యూహాలను బహిర్గతం చేయడం'. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం పొగాకు, మరియు పొగాకు ఉత్పత్తుల వలన ప్రజలకు, ప్రజారోగ్యానికి, సమాజానికి, పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన పెంచడమే " అని అన్నారు. " పొగాకు, మరియు పొగాకు ఉత్పత్తులను సేవించడం వలన ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం 80 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ నివేదికలు తెలియజేస్తున్నాయి అని అన్నారు. ముఖ్యంగా యువత ధూమపానానికి బాగా ఆకర్షితులవుతున్నారు. పొగ త్రాగడం వలన ఊపిరితిత్తుల, గుండె జబ్బులు, ఊపిరితిత్తుల క్యాన్సర్, ఉదరకోశ క్యాన్సర్ తో పాటు క్షయ, దంత క్షయం, అల్సరు, గ్యాస్ ట్రబుల్ వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి"లి అని అన్నారు. " పొగాకులో ఉండే నికోటిన్ అనే రసాయనం వలన రక్తపోటు, పక్షపాతము, జ్ఞాపకశక్తి కోల్పోవడం, జీర్ణ సమస్యల వంటి అనేక అనారోగ్య సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు తమ నివేదికల ద్వారా హెచ్చరిస్తున్నారు" అని అన్నారు. " లిభారతదేశంలో స్మోకింగ్ కారణంగా యేట 13.5 లక్షల మంది మృత్యువాత పడుతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. పొగాకు, పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు, సిగారు, గుట్కా, పాన్ పరాగ్, హుక్కా, బీడీ, నశ్యము, మొదలైన వాటిని అనేక రూపాలలో వినియోగిస్తున్నారు. నములటం, పీల్చటం లాంటి మొదలైన పద్ధతులలో వీటిని ఉపయోగించే వారితో పాటు వారి ప్రక్కన ఉండి పొగ పీల్చే వారు కూడ పైన ఉదహరించిన రోగాలబారిని పడతారని వైద్యులు చెబుతున్నారు. దీనినే సెకండ్ హ్యాండు స్మోకింగ్ అంటారు. ఈ సెకండ్ హ్యాండు స్మోకింగ్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉంది. ఒక సిగరెట్ కనుక త్రాగితే మనిషియొక్క జీవితకాలంలో 20 నిమిషాల ఆయుష్షు తగ్గినట్టే. ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన ఆరోగ్యం క్షీణించడం, ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా చివరకు ప్రాణనష్టము కూడా జరుగుతుంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున ఈ పొగాకు, పొగాకు ఉత్పత్తుల వినియోగానికి దూరంగా ఉన్నప్పుడే మన ఆరోగ్యం మన చేతులలో ఉంటుంది. పొగాకు ఉత్పత్తుల వినియోగం మరియు ఎగుమతులలో చైనా మరియు ఇండియా ప్రథమ, ద్వితీయ స్థానాలలో ఉంటే బ్రెజిల్, జింబాబ్వే ఆ తరువాత స్థానాలలో ఉన్నాయి. భారతదేశంలో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, కర్నాటకలలో పొగాకును ఎక్కువగా పండిస్తున్నారు. ప్రతి ఒక్కరూ పొగాకు మరియు పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండి యోగా, ధ్యానం మొదలైన మంచి అలవాట్లతో పాటు పౌష్టికాహారం తీసుకుని మంచి జీవనంతో ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మారబోయిన సదానంద యాదవ్ మరియు సభ్యులు జనార్ధన్, పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ. వాణిసాంబశివరావు,ప్రేమసింగ్, జిల్ మల్లేష్ శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీసాయి బృందావన క్షేత్రం 15వ వార్షికోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**





నేతాజీ నగర్ కాలనీలో ఆలయ ప్రధాన అర్చకులు జోషి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో శ్రీ సాయి బృందావనం క్షేత్రం 15వ వార్షికోత్సవ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బృందం. గుల్మోర్ పార్క్ నేతాజీ నగర్ లో సాయిబాబా మందిరం నిర్మాణం చేసి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం పురస్కరించుకొని వార్షికోత్సవ వేడుకలు పండుగ వాతావరణం లో ఘనంగా జరుపుకోవడం జరిగింది పూజ, హెూమం, అర్చనలు, భజన కార్యక్రమాలు మరియు భక్తులందరూ పాల్గొని అర్చనలు చేయిస్తూ సంతోషంగా కాలనీవాసులు దేవాలయంలో సాయిబాబాను దర్శించుకున్నారు. నేతాజీ నగర్ గుల్ మోహర్ పార్క్ డాక్టర్స్ కాలనీ చుట్టుపక్కల కాలనీ వాళ్లు పాల్గొని పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించి తృప్తిగా భోజనం చేయడం జరిగింది ముఖ్యంగా నిర్వాహకులు సుమారు 500 మందికి భోజనాలు ఏర్పాటు చేయడం గొప్ప విశేషం. ఇంత గొప్పగా ఘనంగా గత 15 సంవత్సరాలలో ఎప్పుడు జరగలేదని భక్తులందరూ నిర్వాహకుల సేవలను కొనియాడారు. పూజ తర్వాత భోజనాలకు ఆహ్వానించారు. భక్తులందరూ శ్రద్ధగా భక్తితో హృదయపూర్వకంగా పాల్గొనడం సంతోషంగా ఉందని పూజారి పేర్కొనడం ఆనందదాయకం కాలనీవాసులతోపాటు శేరిలింగంపల్లి వాసులు మరియు నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ జె.ఎ.సి. చైర్మన్ , ఆర్కే సాయన్న లు పాల్గొని పూజలు చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేయడం జరిగింది ముఖ్యఅతిథిగా వచ్చిన బేరి రామచంద్ర యాదవ్ తన సందేశంలో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికంగా సాయిబాబా గుడిని ప్రతిరోజు లేదా ప్రతి గురువారం మీకు వీలున్నట్లు సందర్శించుకుని సాయిబాబా ఆశీస్సులను అందుకోవాలని, భక్తులందరూ వార్షికోత్సవం పూజావేడుకలకు విచ్చేసి సహకరించి, పాల్గొని జయప్రదం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం అని తెలిపారు. పూజా కార్యక్రమంలో మేస్త్రి వెంకటేశ్వర్లు కుటుంబం, నరసింహ మేస్త్రి కుటుంబం, సాయి భక్త బృందం ఆగమయ్య గౌడ్ యాకయ్య గౌడ్ కుటుంబ సభ్యులు, కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, యోగా గురువు గారెల వెంకటేష్ ముదిరాజు కుటుంబ సభ్యులు, నాగేష్ నాయక్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ బోటిక్ యజమాని కుషన్ రెడ్డి కుటుంబ సభ్యులు, నారాయణ, సాయి భక్తురాలు లలిత, మరియు సాయి సేవా భక్తురాలు పెద్ద ఎత్తున పాల్గొని మందిరంలో సాయిబాబా ను దర్శించుకున్నారు.

# రాలిపోతున్న ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## -తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య

## -తెలంగాణ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదంకు ఘన నివాళి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మోదుగు ఆశీర్వాదం శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య శనివారం తల్లాడ మండలం పరిధిలోని పినపాక గ్రామానికి వెళ్లి ఆశీర్వాదం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎంతోమంది తమ ప్రాణాలను పణంగా పెట్టారని మోదుగు ఆశీర్వాదం లాంటి అనేకమంది ఉద్యమకారులు తమ కుటుంబాలను వదిలేసి మరి రాష్ట్రం కోసం ఉద్యమించారని అన్నారు. అలాంటి ఆశీర్వాదం అనారోగ్యం కారణంగా చనిపోవడం చాలా బాధాకరం అని ఉద్యమకారులకు అనారోగ్య సమస్యలు వస్తే పట్టించుకునే నాధుడు కూడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం అయినా స్పందించి రాష్ట్ర సాధనకు పోరాడి అన్ని కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి డిమాండ్ చేశారు. ఆశీర్వాదం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో వడిత్యా రాజేష్ నాయక్ మోదుగు సూర్య కిరణ్ ఫకృద్దీన్ అంబాల రామారావు సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ని కలిసిన దళిత సంఘాల నాయకులు కొరిపల్లి శ్రీనివాస్

## -దళిత వాడలను గ్రామ పంచాయతీలు గా ఏర్పాటు చేయాలి

## -తెలంగాణ మాదిగ హక్కుల దండోరా డిమాండ్.

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

తెలంగాణ ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి పూలబోకే ఇచ్చిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన దళిత వాడలను గుర్తించి 400 నుండి 500 ఉన్న దళితవాడలో



నివసిస్తున్న ప్రజలకు ప్రత్యేక గ్రామ పంచాయితీలుగా ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. మాదిగ షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు బొమ్మెర శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటు వంటి దళితవాడలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గత ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసింది ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 400 నుండి 500 వరకు నివసిస్తున్న దళితవాడల ప్రజలను గుర్తించి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మాకు రావలసిన ఎస్సి సబ్ ప్లాన్ నిధులు మాకు కేటాయించాలని మా నిధులు దుర్వినియోగం కాకుండా మా నిధులు మా దళిత వాడల అభివృద్ధికిఉపయోగపడే లా చొరవ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుక్కమూడు సంపత్ దేవరకొండ కిరణ్ ఎనగందుల శ్రీనివాస్ రామ్ దాసు డేవిడ్ రాజు రాములు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 34 మంది మైనర్ డ్రైవర్లకు, 75 మంది డ్రంకన్ డ్రైవర్లకు జరిమానా విధించిన న్యాయస్థానం

ఖమ్మం /అక్షిత బ్యూరో :

వాహనాలు నడిపిన 34 మంది మైనర్లకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు అదేవిధంగా 75 మంది డ్రంకన్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించారని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా వాహనాలు నడుపుతూ పట్టుబడిన మైనర్లపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా గౌరవ శ్రీమతి బి నాగలక్ష్మి (4 వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (స్పెషల్ మొబైల్) న్యాయమూర్తి జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనం నడిపిన 75 మందకి ఒక్కొక్కరికి వేయి రూపాయల నుండి రెండు వేల రూపాయల వరకు జరిమానా విధించినట్లు తెలిపారు. న్యాయస్థానం మొత్తం రూ. 1,40,400/- జరిమానా విధించారని తెలిపారు. కావున మైనర్ డ్రైవింగ్ డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని తెలిపారు.
మైనర్లు ఎవరూ కూడా వాహనాలు నడపవద్దని పట్టుపడితే శిక్షలు తప్పవని సూచించారు. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు నిరంతరం వాహనాల తనిఖీలు ముమ్మరంగా జరుగుతాయని నిభందనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# టీజేఎఫ్ రజతోత్సవ వేడుకలకు తరలివెళ్లిన శేరిలింగంపల్లి జర్నలిస్టులు



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హైదరాబాదులోని జలవిహార్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) 25 వసంతాల సంబురాల కార్యక్రమానికి శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. చందానగర్ పీజేఆర్ స్టేడియంలో పోస్టర్ ను విడుదల చేసి అనంతరం వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్ మాట్లాడుతూ 2001లో ఏర్పడ్డ తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం (టీజేఎఫ్) తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. తెలంగాణ కోసం కొట్లాడి రక్తం చిందించిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం కోసం పలువురు జర్నలిస్టులు ఆత్మ బలిదానాలు చేశారని పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ దమనకాండపై తమ కళాలతో ఎండగట్టారని తెలిపారు. జర్నలిస్టులపై ఉక్కుపాదం మోపిన పాలకులపై తిరుగుబాటు చేశారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25 వసంతాల సంబురాలు జరుపుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమం నుంచి నేటి వరకు తెలంగాణ కోసం పోరాడుతున్న టీజేఎఫ్ ప్రస్థానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సలహాదారు పులి అమృత్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు కె.శ్రీనివాస్ గౌడ్, అశోక్ యాదవ్, టెంజు సలహాదారు జి.రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి పుట్ట వినయ్ కుమార్ గౌడ్, టెంజు శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్, టెంజు కార్యవర్గ సభ్యులు, జర్నలిస్టు నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

**-బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం**

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీ లోని జెమ్ పార్క్ హోటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు.డాక్టర్ పి.మోహన్ నాయర్ డాక్టర్ కిమ్ డాక్టర్ ఎగోపి కన్నన్ డాక్టర్ ఎస్.బాల మురగన్ డాక్టర్ ఎం కదిర్వెల్ డాక్టర్ ఆర్ సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ అధికారులు జర్నలిస్ట్ మిత్రులు ప్రజా సంఘాలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌కు అంగన్వాడీలు రెడీ

## ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత



**మిర్యాలగూడ మే 31 అక్షిత ప్రతినిధి :**





మిర్యాలగూడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అన్ని అంగన్వాడిలలో ముందస్తు పాఠశాల విద్య (ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్) ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. శనివారం ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి టీచర్లకు ప్రీ ఎడ్యుకేషన్ మెటీరియల్ యూ ట్యూబ్ బోధన పరికరాలు, రౌండ్ టేబుల్స్, ప్లే మ్యాట్లు, టేబుల్స్, బుక్ షెల్పులు అందించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పరిధిలోని 211 అంగన్వాడిల్లో గత విద్యా సంవత్సరం సుమారు 70 అంగన్వాడిలకు మెటీరియల్ రాగా ప్రస్తుతం 139 అంగన్వాడిలకు మెటీరియల్ వచ్చిందని ఆమె తెలిపారు. అన్ని అంగన్వాడీలకు మెటీరియల్ అందజేస్తున్నామని ఆమె తెలిపారు. మే 31న అంగన్వాడిలకు వేసవి సెలవులు ముగియడంతో జూన్ 2 సోమవారం నుండి విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని తెలిపారు. ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ సమర్థవంతంగా బోధించేందుకు టీచర్లకు సెక్టార్ వారిగా శిక్షణ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. అదేవిధంగా ఐసిడిఎస్ పరిధిలో వాత్సల్య పథకం కింద 10మందికి అవకాశం ఉందని దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధిక, పద్మా, జెఎ రాములు పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :**

జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో శనివారం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా వివిధ శాఖలు ప్రదర్శన స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టరర్. సూచించారు.అమర వీరుల స్తూపం వద్ద, సభాస్థలి వేదిక ను పూలతో అందంగా అలంకరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సభావేదిక, సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పోలీసు గౌరవ వందనంతోపాటు వేడుకలలో పోలీసు బందో బస్త్ ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డిఈఓ ఆశోక్ కు సూచించారు. వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.అనంతరం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాట్లపై అధికారులతో కలిసి పరిశీలించారు. స్టేజి స్టాల్స్ ఏర్పాట్లకు కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు కార్యాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ వి అప్పారావు, ఏ ఆర్ డి ఎస్ పి నరసింహ చారి ఎస్సీ కార్పొరేషన్ ఎడి శ్రీనివాస్ నాయక్ మైనార్టీ అభివృద్ధి అధికారి జగదీశ్ రెడ్డి డి టి డి ఓ శంకర్ కార్యాలయ సుదర్శన్ రెడ్డి డిప్యూటీ సీఈవో శిరీష బీడబ్ల్యువో నరసింహారావు మిషన్ భగీరథ ఇంజనీర్లు అరుణాకర్ రెడ్డి శ్రీనివాస్ రాజశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు డిపిఓ యాదయ్య వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

